అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శనివారం 15 ఏప్రిల్ 2023

ఉష్ణోగ్రతలు
గరిష్ఠ 41.0°
కనిష్ఠ 21.0°

పెయింటింగ్ కార్మికుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈదులగూడెం కాలనీకి చెందిన మేక రాంబాబు కుటుంబానికి బిల్డింగ్ పెయింటింగ్ అసోసియేషన్ తరపున17వేల రూపాయలు, 100 కిలోల బియ్యం సీఐటీయూ ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బీఎం.నాయుడు, బిల్డింగ్‌పెయింటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మందరాజు, కోశాధికారి పాశం గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్పీ. సైదులునాయక్, కమిటీ సభ్యులు బీరుదు రాజు యాదగిరి రాజు, ఎండీ. గౌస్ పాషా, ప్రసాద్, బుజ్జిబాబు, పాల్గొన్నారు. అనంతరం కోటి శివ నాగరాజు బిల్డింగ్ పెయింటింగ్ తరపున ప్రభుత్వ గిరిజన పాఠశాలలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లుట్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జూలకంటి హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించకుండా గ్రామీణ పేద ప్రజల పొట్టగొడుతుందని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కేంద్ర బడ్జెట్ లో నిధులు కోత పెట్టడం దుర్మార్గం అన్నారు. చేసిన పనులకు త్వరగా నిధులు విడుదల చేయకుండా ఆలస్యం చేయడం వలన గ్రామీణ కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే నిధులు విడుదల చేసి ఎప్పటికప్పుడు చేసిన పనులకు నిధులు విడుదల చేయాలని కోరారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కుట్ర పన్నుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వారి సమస్యలను పరిష్కరించి గ్రామీణ పేద



కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఉపాధి హామీ కూలీలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జా చినవెంకులు, జిల్లా సహాయ కార్యదర్శి లూర్ధయ్యరైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు పాదూరు శశిధర్ రెడ్డి, వ్యకాస జిల్లా నాయకులు కందుకూరు రమేష్ బాబు, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు, మండలాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వెంచర్ రోడ్డు ఆక్రమణ..అక్రమ నిర్మాణం

- బాధితుల ఆందోళన
- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను వదలరు.ఎక్కడ ఖాళీ స్థలం కనిపించిన వెంటనే ఆక్రమణ చేసి కబ్జాకు పాల్పడుతున్నారు.కానీ మండలంలోని తూప్రాన్ పేట గ్రామంలో ఏకంగా వెంచర్ లోని రోడ్డును ఆక్రమించడమే కాకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు.వెంచర్ లో ప్లాట్స్ కొనుగోలు చేసిన వారు లోనికి వెళ్లకుండా అడ్డుగా నిర్మాణాలు చేస్తుండడంతో బాధితులు ఆందోళన చేపట్టారు.యాదాద్రి భువనగిరి





జిల్లా చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామంలో గ్రీన్ సిటీ వెంచర్ ను 1991-92 కాలంలో చేశారు .వెంచర్ చేసే సమయంలో జాతీయ రహదారి నుండి రోడ్డు కోసం స్థలం వదిలారు. ఈ స్థలంపై కబ్జా కోరుల కన్ను పడింది. అంతే డాక్యుమెంట్ సృష్టించి కబ్జా చేశారు.పంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం చేస్తున్నారు.గ్రామస్తులు అభ్యంతరం తెలిపిన పట్టించుకోకుండా నిర్మాణం చేస్తున్నారు.

బాధితుల ఆందోళన...

పైస పైసా కూడబెట్టుకొని ప్లాట్ కొనుగోలు చేస్తే వెంచర్ రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేయడంపై బాధి తులు శుక్రవారం ఆందోళన చేశారు. అక్రమంగా నిర్మాణం చేస్తున్న పంచాయతీ పాలక వర్గం పట్టించుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.బాధితుల ఆందోళన తెలుసుకొని అక్కడకు వచ్చిన గ్రామపంచాయతీ కార్యదర్శిని నిలదీశారు.వెంచర్ రోడ్డు ఆక్రమిస్తున్నరని చెప్పిన కూడా గ్రామ కార్యదర్శి పట్టించుకోవడం లేదని ఆరోపించారు.వెంచర్ రోడ్డును ఆక్రమించారని పోలీసులకు ఫిర్యాదు చేసిన కూడా ఫలితం లేదని విస్మయం వ్యక్తం చేశారు.జాతీయరహదారిపై ఆందోళన చేశారు. చౌటుప్పల్ సిఐ మల్లికార్జున్ రెడ్డి కి ఫిర్యాదు చేసి తమ గోడు వెళ్లబోసు కున్నారు.ఈ కార్యక్రమంలో బాధిత ప్లాట్స్ యజమానులు టి.వెంకట్ రెడ్డి, టి.కవిత, ఈదుల కంటి రామస్వామి, డి.పురుషోత్తం రెడ్డి, నర్సింహ, గ్రామస్తులు లింగస్వామి, రమేష్, జైపాల్ రెడ్డి, మాధవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, యాదగిరి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

బాబాసాహెబ్ ఆలోచనలను అమలు చేయడమే అసలైన నివాళి

- అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే దేశానికి శ్రీరామరక్ష
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

బాబా సాహెబ్ ఆలోచనలను అమలుచేయడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132 వ జయంతి మహోత్సవం శుక్రవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ఖమ్మం క్రాస్‌రోడ్‌లో అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానానికి, మేధస్సుకు సింబల్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.ఆయన రాసిన రాజ్యాంగమే దేశానికి శ్రీరామరక్ష అన్నారు.ఆయన స్ఫూర్తిని శాశ్వతంగా ఉంచడానికే సీఎం కేసీఆర్ తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడమే కాకుండా ఆ మహనీయుని 125 అడుగుల ఎత్తు విగ్రహాన్ని రాజధాని నడిబొడ్డున ఏర్పాటు చేయించారని తెలిపారు.అంబేద్కర్‌ను గుర్తించింది దేశంలో కేసీఆర్ మాత్రమేనన్నారు.విద్యును హక్కుగా పొందుపరిచి దేశానికి వెలుగులు ఇచ్చిన మహనీయుడని కొనియాడారు.ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం ఆయన కట్టుబడి ఉన్న తీరు ప్రజాస్వామ్యానికి వెన్నుముకగా నిలుస్తుందని తెలిపారు.అనంతరం అదనపు కలెక్టర్ హేమంత పటేల్ కేశవ్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక సంస్కర్తగా న్యాయనిపుణిడిగా,ఆర్థికవేత్తగా, భారతరాజ్యాంగ ముసాయిదాగా అభివర్ణించవచ్చున్నారు.తాను డాక్టర్ బీఆర్.అంబేద్కర్ టెక్నాలజికల్ యూనివర్సిటీలో చదువుకున్నానని తెలిపారు.ఈ కళాశాల మహద్‌కు చాలా దగ్గరలో ఉందని ఇక్కడ డాక్టర్ అంబేద్కర్ నాకు వ్యక్తిగతంగా స్ఫూర్తినిచ్చిన ప్రసిద్ధ చావదాన్ కథ్ సత్యాగ్రహం అని గుర్తు చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ తెలిపిన దానిలో మూడు విషయాలు ముఖ్యమైనవని మొదటి జ్ఞానం కోసం కోరిక ఉండాలి, మీరు చదివేటప్పుడు విషయాల అర్థం చేసుకుంటే తప్ప మీ హక్కులను అర్థం చేసుకోగలరు. రెండవది మీ హక్కు కోసం పోరాడడంలో పురోగతి ఉండదు, మీ హక్కులను మీరు తెలుసుకొని ఐక్యంగా పోరాడాలని ఆయన చెప్పారు.మూడో ముఖ్యమైన విషయం ఏమిటంటే జీవితం గొప్పగా ఉండాలి దీర్ఘకాలం కాదు, సాంఘిక మరియు సంక్షేమాల కోసం, ఇతరుల కోసం పనిచేయడానికి మనకు అద్భుతమైన అవకాశం లభించింది మనం మన జీవితాన్ని వృధా చేయకూడదు నేను మీ అందరిని అభ్యర్థిస్తున్నానన్నారు.అనంతరం సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ అంబేద్కర్ జీవిత చరిత్ర మీద పిల్లలకు వ్యాసరచన పోటీలు ఎస్సీ హాస్టల్ నందు నిర్వహించగా గెలుపొందిన వారికి మంత్రి చేతుల మీదుగా నగదు బహుమతులు ప్రదానం చేశారు.గ్రంథాలయ శాఖ ద్వారా నిర్వహించిన వ్యాసరచన మరియు కవి సమ్మేళనం



కార్యక్రమంలో గెలుపొందిన వారికి సన్మానం చేసి సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ,జిల్లా అదనపు ఎస్.మోహన్‌రావు, జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వీ, చివ్వెంల ఎంపీపీ కుమారిబాబునాయక్, జెడ్పీటీసీ సంజీవనాయక్, కౌన్సిలర్లు జ్యోతి శ్రీవిద్య, భరత్‌మహాజన్, వెంపటిగురూజీ, చినశ్రీరాములు, మున్సిపల్ మాజీ చైర్మెన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే దోసాపటి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



అనంతారం గ్రామంలో ఆరోగ్యమేళా

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరిగి మండలం అనంతారం గ్రామంలో ఐదవ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక సర్పంచ్ చిందం మల్లికార్జున్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి ఆరోగ్యం అందరి శ్రేయస్సు అనే నినాదంతో ప్రస్తుతం వైద్య సేవలు అందుతున్నాయని, ప్రతి ఒక్కరూ జీవనశైలం మార్చుకుంటూ, దీర్ఘ కాలిక రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు. అనంతరము సెంటర్ పరిధిలో ఎన్సీడీ క్లినిక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ సాయిచంద్, సురేష్ కుమార్, రమాదేవి, ఉప సర్పంచ్ విట్టల్ వెంకటేష్, వార్డు సభ్యులు వేణు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దార్శనికుడు బాబాసాహెబ్ అంబేద్కర్

- సింగిల్ విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి
- మండలవ్యాప్తంగా జయంతి వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజ దార్శనికుడని చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు సింగిల్ విండో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని గ్రామాల్లో గ్రామపంచాయతీ ఆవరణలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివ్వలర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మెన్ చెన్నగొని అంజయ్య, బిఆర్‌ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మునుగాల ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ లు, ఎంపీటీసి లు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ ఆశయాలను సాధించాలి

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు, మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

అంబేద్కర్ ఆశయాలను సాధించాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వై జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఎంతో ఆశయంతో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం రాజ్యాంగం రచించారని, నేటి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానిస్తూ ధ్వంసం చేయాలని చూస్తుందని ఆరోపించారు. రాజ్యాంగంతోనే ప్రజల స్వేచ్ఛగా బతుకుతున్నారని గుర్తు చేశారు. ఆయన సమాజ సేవ కోసం చివరి శ్వాస వరకు పోరాడారని కొనియాడారు. కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటంతో ప్రదర్శన చేశారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎండీఓ ఆఫీస్ నుండి ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు బైక్ ర్యాలీ చేశారు. రైతు బజార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలు స్వచ్ఛంద సంస్థలు ట్రాన్స్కో ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆర్డిఓ తాసిల్దారు మున్సిపల్ మండల పరిషత్ కార్యాలయాల్లో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



'నవతెలంగాణ' కథనానికి స్పందన

పోస్టుమాస్టర్‌పై కొనసాగుతున్న విచారణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

'సస్పెండ్ అయినా తీరు మారలేదు' పేరిట నవతెలంగాణ పత్రికలో గురువారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ విషయంపై పోస్టల్ సూర్యాపేట ఈస్ట్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ గౌని సురేష్ పోస్టాఫీస్ పరిధిలోని అన్నారం, నారాయణగూడెం,నాగులపహాడ్ గ్రామాలకు శుక్రవారం విచ్చేసి పోస్ట్‌మాస్టర్ సాంబయ్యపై వచ్చిన ఆరోపణల మేరకు విచారణ ప్రారంభించారు.గ్రామంలో కొంతమందిని విచారణ చేశనని, మరికొంత మందిని కూడా విచారించి నివేదికను ఉన్నతాధికారులకు అంద జేస్తామన్నారు.నివేదిక ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ అధికారులు అప్పయ్య, ఆంజనేయులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



రాజకీయాలకతీతంగా గౌడజనహక్కుల పోరాటసమితి

నవతెలంగాణ-నూతనకల్

గౌడ జన హక్కుల పోరాట సమితికి రాజకీయ పార్టీలతో సంబంధం లేదని, అన్ని పార్టీలకు అతీతంగా గౌడ కులస్తుల సమగ్ర అభివృద్ధి కోసం పోరాడుతుందని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు చిత్తలూరి నారాయణగౌడ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తరతరాలుగా ప్రభుత్వానికి తాటిపన్ను రూపంలో శిస్తు చెల్లించినది గౌడ కులమేనన్నారు. జనాభా ప్రతిపాదికన అత్యధిక జనాభా కలిగిన గౌడలు ఆర్థిక రంగంలో ముందున్నప్పటికీ రాజకీయంగా ప్రాధాన్యత లభించడం లేదన్నారు.గౌడ కులస్తులు ఐక్యంగా పోరాడాలన్నారు.ప్రమాదంలో మరణించిన వ్యక్తికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా,రాష్ట్ర బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించాలని, గౌడబంధు ప్రకటించి ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలు, ద్విచక్రవాహనం అందజేయాలని డిమాండ్ చేశారు.ప్రతి గ్రామంలో గౌడ సొసైటీకి ఐదెకరాల భూమిని కేటాయించాలన్నారు. వైన్‌షాపులలో 30శాతం రిజర్వేషన్‌ను గౌడసొసైటీకి కల్పించాలని కోరారు. మండలకేంద్రానికి ఒక నీరాసెంటర్‌ను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్య గౌడ్, పులుసు లింగమల్లయ్య, మారగాని రమేశ్‌గౌడ్, గుర్రం యాదగిరిగౌడ్, గోడిశాల యాదగిరిగౌడ్,పులుసు సతీష్‌గౌడ్ పాల్గొన్నారు.



సమాజసేవలో స్వచ్ఛంద సంస్థలు సేవలందించాలి

సూర్యాపేటకలెక్టరేట్ :సమాజసేవలో స్వచ్ఛంద సంస్థలు సేవలందించాలని డీఎస్పీ నాగభూషణం అన్నారు.శుక్రవారం జిల్లాకేంద్రంలోని కృష్ణ టాకీస్ సమీపంలో బోనగిరి రామ్మూర్తి, భాగ్యలక్ష్మిల జ్ఞాపకార్థం వారి కుమారుడు బోనగిరి విజయకుమార్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసి చల్లని మంచినీరు మజ్జిగ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ప్రతి ఒక్కరూ తమవంతుగా సమాజ సేవలో పాల్గొని సేవలందించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, ఆర్యవైశ్య సంఘం పట్టణమాజీ అధ్యక్షులు బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, సుమన్ యువసేన జిల్లా అధ్యక్షులు గుండావెంకన్న, ఆర్యవైశ్య సంఘం నాయకులు తోట శ్యాంప్రసాద్, వాసా మనోహర్‌గుప్తా, గుండా రమేష్,గోపారపురాజు, తాళ్లపల్లి రామయ్య, బొల్లంసురేష్, గుడిపాటి రమేష్, బెలిదే శ్రీనివాస్ పసుపర్తి కృష్ణమూర్తి, మిర్యాలసుధాకర్, కారంశెట్టి రఘు, రవీందర్‌రెడ్డి, కక్కిరేణి చంద్రశేఖర్,బెలిదే శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆదర్శ రైతుకు సేవా పురస్కారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పురపాలిక పరిధిలోని ఒకటో వార్డు శివనేనిగూడెంకు చెందిన ఆదర్శ రైతు కన్నెబోయిన మహాలింగం ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో నల్లగొండ లో శుక్రవారం "మహనీయుల స్మారక పురస్కారాలు" కార్యక్రమం నిర్వహించి వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డికి మహాలింగం కృతజ్ఞతలు తెలిపారు.



గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్రం విఫలం

నవతెలంగాణ-చిట్యాల

రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించటంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల, చిన్న కాపర్తి గ్రామాలలో శుక్రవారం నిర్వహించిన రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ సభలకు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సంఘం జెండాలను సంఘం నాయకులు బెలిజ మల్లయ్య, మారయ్యలు ఆవిష్కరించారు. వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు లడే రాములు, కోనేటి రాములు, మామిడి హన్మంతు, లోడె విష్ణుమూర్తి, హనుమయ్య, రూపని రాములు, కురుపటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతాం

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నల్లగొండ

నవతెలంగాణ-నల్లగొండ

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణ, కుల నిర్మూలన కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మేధావి రాజ్యాంగ రచన కమిటీ



నల్లగొండ కేవీపీఎస్ ఆధ్వర్యంలో....

చైర్మెన్‌గా ఉంటూ లౌకికత్వం, ప్రజాస్వామ్యం ఉండాలని ప్రభుత్వ రంగ సంస్థల ద్వారానే ప్రజలకు ఉపాధి కల్పించవచ్చని చెప్పిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను నేడు కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ దేశ సార్వభౌమత్వాన్ని లేకుండా చేస్తుందన్నారు. రాజకీయాల్లోకి మతాన్ని చెప్పించి ప్రజల్లో చీలికలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ ఫెడరలిజాన్ని దెబ్బతీస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, చినపాక లక్ష్మీనారాయణ, పట్టణ కార్యదర్శి ఎండీ. సలీం, జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, మల్లం మహేష్, పోలె సత్యనారాయణ, గాదే నరసింహ, బొల్లు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో....

మనువాదంపై మహోద్యమమే అంబేద్కర్‌కు ఘనమైన నివాళి అని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శ పాలడుగు నాగార్జున అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, బొల్లు రవీందర్, పోలే సత్యనారాయణ, శ్యామ్ కుమార్, సైదులు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేద ప్రజల ఆశాజ్యోతి అని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలం కేంద్రంలో శుక్రవారం కేవీపీఎస్, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి సభకు ఆయన హాజరై మాట్లాడారు. ముందుగా పోలీస్ స్టేషన్ చౌరస్తా దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి జోహార్లు అర్పించగా సీపీఐ(ఎం) కార్యాలయం వద్ద జరిపిన కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, రుద్రారపు పెద్దులు, ఐతరాజు నర్సింహ, అక్కనపల్లి నాగయ్య, అవిశెట్టి శంకరయ్య, కేవీపీఎస్ మండల నాయకులు ఈసం రాజు, వివిధ ప్రజా సంఘాల నాయకులు యల్లంల వీరయ్య, స్వామి, రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు. కనకదుర్గ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిట్యాల పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూనె వెంకటస్వామి, బోడ శ్రీనివాసులు, బోడ స్వామి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో...

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామ్ దుర్గారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెల్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య ,కోనేటి కృష్ణ, కో ఆప్షన్ నెంబర్లు పాటి మాధవరెడ్డి, ఎండీ.జమీరుద్దీన్, గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, సిలివేరు శేఖర్, పొన్నం లక్ష్మయ్య జట్ట చంద్రకాంత్, చిత్రగంటి ప్రవీణ్ జిట్టా శేఖర్, అరూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

నకిరేకల్ : అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పేర్కొన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక కృష్ణ, వివిధ ప్రజాసంఘాల నాయకులు రాచకొండ వెంకట్‌గౌడ్, యానాల కృష్ణారెడ్డి,



చిట్యాలటౌన్

ఒంటెపాక వెంకటేశ్వర్లు, పన్నాల శశికళ, లగిశెట్టి శ్రీనివాసులు, జి బుచ్చి రాములు, ఏర్పుల నరేష్, జిల్లా రవి, ప్రవీణ్, యాదగిరి, శంకర్ పాల్గొన్నారు.



నకిరేకల్

అంబేద్కర్ జీవితం పేద దళిత వర్గాల అభివృద్ధికి అంకితం

ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

త్వరలో జిల్లా కేంద్రంలో సహపంక్తి భోజనాలు

ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

చిన్ననాటి నుండి సామాజిక వివక్షను ఎదుర్కొన్న బీఆర్ అంబేద్కర్, కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకొని, తన చదువును, తన జీవితాన్ని పూర్తిగా అణగారిన, పేద, దళిత వర్గాల అభివృద్ధికై అంకితం చేశారని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా శుక్రవారం నల్లగొండ పట్టణం మర్రిగూడ బైపాస్ రోడ్డులో గల అంబేద్కర్, విగ్రహానికి జెడ్పీచైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణా రెడ్డి, ఎస్పీ అపూర్వరావు, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, అదనపు కలెక్టర్ లు ఖుష్బుగుప్తా, భాస్కర్‌రావు, దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి నుండే అనేక అవమానాలు భరించి, వివక్షను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి అనేక కష్టనష్టాల మధ్య అంచలంచె లుగా ఎదిగిన భారత రాజ్యాంగాన్ని రచించిన ఘనత అంబేద్కర్ సొంతమని ఆయన సేవలను కొనియాడారు. అంబేద్కర్ విగ్రహాన్ని రంజాన్ పండుగ తర్వాత పునప్రతిష్ఠ కార్యక్రమాన్ని జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా నిర్వహించి, సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా



నల్లగొండ

కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ పండుగ వాతావరణంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజు అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు చేసుకుంటున్నామని తెలిపారు. జిల్లా ప్రజలందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అపూర్వరావు, అదనపు కలెక్టర్లు ఖుష్బుగుప్తా, భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వివిధ కుల సంఘాల నాయకులు బొర్రా సుధాకర్, కత్తుల జగన్, వంగూరి లక్ష్మయ్య, మనిమిద్దే సుమన్, పాలడుగు నాగార్జున, చక్రహరి రామరాజు, బీపంగి యాదయ్య, బొజ్జ వెంకన్న, వైద్యుల సత్యనారాయణ, నేలపట్ల సత్యనారాయణ, శ్రవణ్‌కుమార్, కత్తుల శ్రీనివాస్, భాష పాక హరికృష్ణ, అబ్బగొని రమేష్, అభిమన్యు శ్రీనివాస్, బొజ్జ శంకరయ్య, శ్రీనివాస్, రాధిక, అశ్విని, భాస్కర్, ఊట్కూరి వెంకట్ రెడ్డి, ధనలక్ష్మి, సంయుక్తా రాణి, ప్రభావతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ కార్యాలయంలో...

ప్రజా పరిషత్ కార్యాలయంలో చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి అధ్యక్షతన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి



నల్లగొండ

ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈవో కాంతమ్మ, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏపాల సత్యనారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు కొప్పు రాంబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డు కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని 12వ వార్డు హౌసింగ్‌బోర్డుకాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాలనీవాసులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎడ్ల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, కాలనీవాసులు మాతంగి సుభాష్, పెరికే యాదగిరి, కొండవీటి శ్రీనివాస్‌రెడ్డి, గంటెపాక నరసయ్య, పల్లె జగాల్‌రెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, వైద్యుల సత్యనారాయణ, కంచర్ల మల్లికార్జున్ ఏనుగు మల్లారెడ్డి, బలరాములు, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : విశ్వజనీయమైన స్వేచ్ఛ సమానత్వం సోదర భావం తత్వాన్ని జోడించి అద్భుతమైన రాజ్యాంగాన్ని రచించి, జీవిత కాలం ఎన్నో పోరాటాలు స్వయంగా నడిపిన విశ్వ మానవుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఎంజీ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ సిహెచ్ గోపాల్‌రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో శుక్రవారం ఎస్సీ ఎస్టీ సెల్ ఎన్ఎస్ఎస్ఎల్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ సిహెచ్ గోపాల్ రెడ్డి



చింతపల్లి

పూలమాల అలంకరించి నివాళులర్పించి అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. సమాజ నిర్మాణంలో అంబేద్కర్ గారి పాత్ర ఎంతో గొప్పదని కీర్తించారు. అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆకుల రవి గారు, హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ సాగర్ , యూ సి ఏ ఎస్ ఎస్ అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ శ్యాంసుందర్ , డాక్టర్ బిక్షమయ్య అంబేద్కర్ యొక్క ఆశయాలను



చింతపల్లి

ముందు తరాలకు అందించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సమావేశానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ టీ.కృష్ణారావు, వీసీఓ ఎస్‌డీ ప్రొఫెసర్ ఏ.రవి, యూసీఏఎస్ఎస్ఎన్ఎస్ పీఓ డాక్టర్ సైదులు, విశ్వవిద్యాలయ వివిధ శాఖల అధ్యాపకులు వివిధ అధికారులు, విద్యార్థులు హాజరైయ్యారు.

అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

చింతపల్లి : అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని అఖిలభారత గౌడ సంఘం మండల అధక్షులు అనంతుల వెంకటయ్య గౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలంలోని కురుమేడు గేటు వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. అంబేద్కర్ ఆలోచనా విధానాలే దేశానికి శ్రేయస్కరమని భావించటం వల్లే తెలంగాణ ప్రభుత్వం ఆ మహనీయుడికి 125 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని నిర్మించిందని తెలిపారు. అనంతరం వృద్దులకు, వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల జిల్లా అధ్యక్షుడు జెల్లా నరసింహగౌడ్, మాజీ సర్పంచ్ నాదిరి రమేష్, అనంతుల మల్లేష్ గౌడ్ కురుమేటి డాన్ శీను, పులికంటి యాదగిరి , సిరుసవాడ మల్లేష్ , గోవర్ధన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగబద్ధంగా సాధ్యమైందని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్, చింతపల్లి మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బీఆర్ఎస్ నాయకులు



దేవరకొండ

మాస భాస్కర్, వింజమూరి కృష్ణయ్య, ఆరెంకటి చంద్రయ్య, ఎర్ర జగన్, ఎర్ర వెంకటయ్య, ఎండీ.ఖాలేద్, బారతయ్య, గంటెల ఆంజనేయులు, చింతకుంట్ల రాకేష్, కున్‌రెడ్డి సోమలింగం, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ ప్రభుత్వం

దేవరకొండ : అణగారిన వర్గాల సామాజిక, ఆర్థిక, సాధికారత కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ కొనియాడారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలు ,వెనుకబడిన వర్గాల ఆత్మ గౌరవాన్ని



నార్కట్‌పల్లి

నిలబెట్టేలా వేల కోట్ల రూపాయలతో ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు రూపొందించి అమలు చేస్తుందన్నారు .కార్యక్రమంలో ఆర్డీఓ గోపి రామ్, కమిషనర్ వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీలు నల్లగాసు జాను యాదవ్ ,మాధవరం సునీత జనార్ధన్ రావు, జడ్పీటీసి మారుపాకుల అరుణా సురేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ ,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ ,సిరందాసు కృష్ణయ్య, హనుమంతు వెంకటేష్ గౌడ్, పున్న వెంకటేశ్వర్లు, ఆర్య కంటి రాములు ,చిత్రం ప్రదీప్, ఏసోబు, కంబాలపల్లి ఆనందు ,వెంకటయ్య మధు, గోవర్ధన్, ఎర్ర విజయ్, తదితరులు పాల్గొన్నారు. సీపీఐ(ఎం) దేవరకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాలసి ఘనంగా నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య, బిజిలి లింగయ్య, పర్వత్ రెడ్డి, నాగరాజు ,శ్రీను తదితరులు పాల్గొన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఎన్విటి, వైయస్ కరుణాకర్, పంతులాల్ ,భాస్కర్ రెడ్డి, భాస్కర్, నల్ల నరసింహ, క్రాంతి ,తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటం పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నరసింహ ,అంకం చంద్రమౌళి ,లింగయ్య, దామోదర్ రెడ్డి, నారాయణరెడ్డి ,సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు .బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ డివిజన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు .కార్యక్రమంలో చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ,లింగంపల్లి మధు, రాచమల్ల నాగయ్య, శ్రీను ,సురేష్ గౌడు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు .తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్యామల తదితరులు పాల్గొన్నారు .సిపిఐ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు .కార్యక్రమంలో పి. కేశవరెడ్డి, జూలూరి వెంకట్ రాములు, వలమల్ల ఆంజనేయులు, ఎండి మైనదిను, వహాబ్, తదితరులు పాల్గొన్నారు . బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. కేతావత్ లాలు నాయక్, అంకూరి నరసింహ, వస్కుల సుధాకర్ ,ఉప్పల వెంకటేష్, కౌన్సిలర్ గాజుల మురళి ,సైదులు ,సహదేవులు ,తదితరులు పాల్గొన్నారు. ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్దిమడుగు బిక్షపతి, బుర్రి వెంకన్న ,జిల్లా సలహాదారులు డాక్టర్ ఏ కుల రాజారావు ,సురేష్ ,వెంకటయ్య, గోపాల్, అంబేద్కర్, లక్ష్మీనారాయణ ,అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మనుషుల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీకి బుద్ధి చెప్పాలి

• ప్రజాసామాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిదీ • ఇఫ్తార్ విందులో జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మనుషుల మధ్య మతాల పేరిట బీజేపీ చిచ్చు పెడుతుందని అలాంటి పార్టీకి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని చిన్న మసీదులో సీపీఐ(ఎం), ఆవాజ్ కమిటీల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కును కేంద్ర ప్రభుత్వం హరించి వేస్తుందని విమర్శించారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ మనువాదాన్ని అమలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. లౌకిక ప్రజాస్వామ్య దేశంలో అన్ని మతాల ప్రజలు జీవించే హక్కు ఉందని అలాంటి ప్రశాంత వాతావరణంలో మనుషుల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. మానవత్వానికి మారుపేరుగా ముస్లింలు నిలుస్తున్నారని, వారికి అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలని కోరారు. ముస్లింల సంక్షేమం కోసం తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి పనులు చేపట్టాలని గుర్తు చేశారు. నిరంతరం ముస్లింలకు అండగా ఉన్నానని భవిష్యత్తులో ముస్లింల సంక్షేమానికి తమ వంతు సహకారాన్ని అందిస్తానని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు అనంతరం ముస్లిం సోదరులకు భోజనం వడ్డించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) నాయకులు భావండ్ల పాండు రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు, అవాజ్ జిల్లా అధ్యక్షులు ఎండి.అంజాద్, ఆయూబ్, బాబు నాయక్, హఫెస్ అలీ, అంజద్, కరీం జహంగీర్, వదూద్, సమాద్ కాజా హమీదుద్దీన్ పాషా సర్వర్, మౌజం అలీ, రఫీ షకీల్, జాని, అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలకు కనీస వేతనం అమలు చేయాలి

• 17 నుండి రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె • సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు

ఎస్.రమ

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఐకేపీ వీవోఏలకు రూ.26 వేల కనీస వేతనం వెంటనే అమలు చేయాలని, లేకపోతే ఈ నెల 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తామని తెలంగాణ ఐకేపీ బీఓఏల ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు ఎస్.రమ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఐకేపీ వీవోఏల నల్లగొండ జిల్లా విస్తృత సమావేశం సంఘం జిల్లా అధ్యక్షుడు కే.శరత్ అధ్యక్షతన శుక్రవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో సుమారు 18 వేల మంది వివోఏలు గ్రామ సంఘాలకు సహాయకులుగా 19 సంవత్సరాల నుండి అనేక కష్టనష్టాలకోర్చి రూ.3,900 వేతనంతో పని చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందర ఇచ్చిన వాగ్దానాల మీద ఆశతో వేతనాలు పెరుగుతాయని పర్మనెంట్ అవుతామని 9 సంవత్సరాలుగా కళ్ళు కాయలు కాసేలాగా చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.రాజ్ కుమార్ మాట్లాడుతూ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, సర్పంచ్ నుంచి ఐడి కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 17 నుండి రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అనిత, జిల్లా నాయకులు జంగయ్య, మల్లేష్, ముదిగొండ రాందాస్ సులోచన, నగేష్ ,సైదమ్మ లక్ష్మి, సుమీల, లలిత తదితరులు పాల్గొన్నారు.



ఉచిత విద్యుత్తుకు చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎస్సీ, ఎస్టీ కుటుంబాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 101 యూనిట్ల లోపు ఉచిత కరెంటును నల్లగొండ జిల్లాలో అమలు చేయాలని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ సభ్యులు గోలి సైదులు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డిని కోరారు. శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే, కలెక్టర్‌ను కలిసి జిల్లాలో ఉచిత విద్యుత్తు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఆర్టీ నెంబర్ 342 ఎస్సి ఎస్ డి ఎఫ్ 2705/ 2017 ను గత 2018 మే 8వ తేదీన జారీ చేసిందని తెలిపారు. షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ద్వారా బిల్లు చెల్లిస్తామని హామీ ఇచ్చి జీవో విడుదల చేసిన నేటికీ బిల్లులను ప్రభుత్వం చెల్లించకపోవడంతో జిల్లాలో 101 యూనిట్లలోపు కరెంటు వినియోగిస్తున్న దళిత, గిరిజన కుటుంబాలపై విద్యుత్ శాఖ అక్రమంగా బిల్లులు వసూలు చేస్తున్నారని, బిల్లు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారి కుటుంబాలకు విద్యుత్ కట్ చేస్తున్నారని ఆవేదన చెందారు. ఇప్పటికైనా ఉచిత విద్యుత్ అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెల్ల మల్ల యాదగిరి, రేకుల సైదులు, తెల్లమల్ల మురళి, అద్దంకి రవీందర్, బోగారి విజయ్, చింతపల్లి లింగయ్య, మేకల కృష్ణయ్య, ఏసమల్ల కిరణ్, గోషికొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-నల్లగొండ

వ్యక్తిగత కారణాలతో ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ ఏమి రెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ పట్టణంలోని బొట్టుగూడ ప్రాంతానికి చెందిన డింగాన్ దీపక్ (21) కొన్ని సంవత్సరాల నుండి నల్గొండ బస్టాండ్ ఎదురుగా ఉన్న పున్నమి లాడ్జిలో పని చేస్తున్నాడు. తన వ్యక్తిగత కారణాలవల్ల శుక్రవారం తాను పనిచేస్తున్న లాడ్జిలోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న లాడ్జింగ్ యజమాని పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న టూ టౌన్ పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని విచారణ చేపట్టారు. మృతుని పెదనాన్న డింగాన్ రాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తము గవర్నమెంట్ హాస్పిటల్‌కు పోలీసులు తరలించారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట

శనివారం 15 ఏప్రిల్ 2023



అంబేద్కర్ జయంతి పట్టని కలెక్టర్,ఎస్పీ

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన మహనీయులు,భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను కలెక్టర్, ఎస్పీలు పట్టించుకోలేదని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచమంతా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటే జిల్లా కేంద్రంలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాజేంద్రప్రసాద్ లు పాల్గొనక పోవడం దుర్మార్గమని విమర్శించారు. రాజ్యాంగబద్ద పదవుల్లో ఉండి రాజ్యాంగ నిర్మాతనే అవమానపరిచే విధంగా వ్యవహరించారని తెలిపారు. మహనుభావుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశాలకు సైతం ఈ జిల్లా అధికారులు దుమ్మా కొట్టారని పేర్కొన్నారు.ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చేదేళ్లలో ఆరోగ్యమేళా

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని చేదెళ్ల గ్రామంలో ఆరోగ్యమేళా కార్యక్రమాన్ని శుక్రవారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మడిపడిగ ప్రియాంక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులతో యోగా, కసరత్తులు చేయించారు. వ్యక్తిగత పరిశుభ్రత, బీపీ, షుగర్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంజయ్, ఏఎన్ఎం రేణుక, ఆశాలు రాణి, నాగమణి, లీలావతి, లలిత, వనజ పాల్గొన్నారు.





ప్రాథమికసూత్రాలకు భిన్నంగా బీజేపీ పాలన

- సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రాథమిక సూత్రాలకు భిన్నంగా బీజేపీ పాలన కొనసాగుతుందని సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.శుక్రవారం బీజేపీకి హటావో.. దేశ్‌కో బచావో అనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ ఇంటింటికి ప్రచారం నిర్వహించడంలో భాగంగా పట్టణంలోని రంగా థియేటర్ ఎదుట నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రపంచ కుబేరులలో పది మందిలో ఎంపికైన ఇద్దరు ఆదాని, అంబానీలు దేశంలోని ప్రభుత్వరంగ సంస్థల ఆస్తులను మేనిప్లేట్ చేస్తున్నారన్నారు.లాభసాటిలో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోడీ వీరికి తక్కువ ధరకు కట్టబెడుతున్న విషయాన్ని ఆయన ఎత్తిచూపారు.లాభసాటిలో ఉన్న ఎల్ఐసీతో పాటు సింగరేణి షిఫ్‌యార్డులు, టెలిఫోను వ్యవస్థను ఆదాని, అంబానీలకు దారాదత్తం చేశారని విమర్శించారు.ఎన్నికల్లో సులభంగా పంచేందుకే ఈ నిర్వాకం కొనసాగించారన్నారు.ప్రధాని మోడీ ఎన్నికల్లో ఇచ్చిన కోట్లాది ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు.స్విస్ బ్యాంకు నుంచి నల్లధనాన్ని తెప్పించి ఒక్కొక్కరి ఖాతాలో రూ.10 లక్షలు జమ చేస్తానన్న హామీ ఏమైందని విమర్శించారు.ప్రజాస్వామ్య లౌకికశక్తుల ఐక్యతతో కేంద్రంలోని బీజేపీని గద్దె దించేందుకు ప్రతిపక్ష పార్టీలు ఐక్య కార్యాచరణ చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్. సీనియర్ నాయకులు దొడ్డ నారాయణరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు,జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస్, బత్తినేని హనుమంతరావు, బద్దం కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దొడ్డ వెంకటయ్య, కొండ కోటయ్య, మండవ వెంకటేశ్వర్లు,ఎస్‌కె.లత్తు, చిల్లంచర్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షులు లక్కపాక ప్రవీణ్ డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో సీపీఎస్ విధానాన్ని రద్దు చేశాయని గుర్తు చేశారు.రాష్ట్రంగా తెలంగాణలో కూడా సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో 2004 నుంచి ఎన్నికైన ప్రభుత్వ ఉద్యోగి ఉద్యోగ భద్రత లేక భయభ్రాంతులతో జీవనం గడుపుతున్నారని విమర్శించారు. ఈనెల 16న జిల్లాకేంద్రంలోని కొత్త బస్టాండ్ నుంచి శంకర విలాస్ సెంటర్ వరకు జరిగే సీపీఎస్ కానిస్టేషనల్ మార్చ్ ర్యాలీకి అన్ని ఉపాధ్యాయ సంఘాలు కలుపుకొని రావాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి గుయ్యని ప్రసాద్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గుణగంటి నర్సింహారావు, జిల్లా కార్యదర్శిలు నారయిన సతీష్‌కుమార్, పల్లి వీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు నేతికంటే విజయ్, జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షులు మామిడి సురేందర్, చిట్యాల సురేష్, తాళ్లపాక సాలయ్య, జటంగి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్‌కు జనజాతర

- రాజ్యాంగ నిర్మాత విగ్రహావిష్కరణకు తరలివెళ్లిన దళిత నాయకులు
- ర్యాలీని ప్రారంభించిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణకు మండలం నుండి శుక్రవారం దళిత మేధావులు, ప్రజాప్రతినిధుల బృందం తరలివెళ్లింది.సూర్యాపేట క్యాంపు కార్యాలయం భాగ్యనగరానికి తరలివెళ్తున్న జనప్రవాహ ర్యాలీని నీలం రంగు జెండా ఊపి మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేందర్‌కుమార్, తహసీల్దార్ రంగారావు,ఎంపీపీ ధరావత్ కుమారి, ఎంపీడీఓ లక్ష్మీ,బాబు నాయక్, జెడ్పీటీసీ భూక్యా సంజీవ్‌నాయక్, ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు ధరావత్ బాబునాయక్, ఊట్కూరి సైదులు, రావిచెట్టు సత్యం, బొడ్డు విజయ్‌కుమార్, బుర్రి నవీన్, అమ్మయ్య పాల్గొన్నారు.



చివ్వెంలలో..

అర్వపల్లి :హైదారాబాద్‌లో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించనున్న 125 అడుగుల బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ సభకు మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి బీఆర్ఎస్ నాయకులు బయల్దేరి వెళ్లారు.ప్రతినిధుల బస్సును ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావులవీరప్రసాద్ జెండాఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, రైతు బంధు కో ఆర్డినేటర్ ఎర్ర నర్సయ్య, తహసీల్దార్ యాదగిరి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు జలంధర్‌రావు, నర్సింహారాజు, కర్నాకర్, ఉపేందర్‌రావు తదతరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరుయాత్ర

నవతెలంగాణ-చివ్వెంల

సూర్యాపేట జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్రను చివ్వెంల నుండి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పాల్గొని మాట్లాడారు.అంబేద్కర్ సామాజికస్ఫూర్తితో జార్జిరెడ్డి విప్లవచైతన్యంతో ప్రజలు ప్రజాపోరుయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు.తెలంగాణ వస్తే ప్రజాసమస్యల పరిష్కారమై ప్రజలంతా ఆనందంగా ఉంటారని ఆశిస్తే తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.సూర్యాపేట నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, అధికారుల లంచగొండితనం విపరీతంగా పెరిగిపోయిందని ఆరోపించారు.వీటిని అంతం చేయాలంటే విప్లవ పార్టీలకే సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాపంథా రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు,జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పీఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రఅఖిల్, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మన్న, గొడ్డలి నర్సన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రాంజీ,పీఓడబ్ల్యూ సహాయ కార్యదర్శి సూరంరేణుక, దుర్గన్న, జీవన్, పద్మ, సునీల్, పీడీఎస్‌యూ నాయకులు పుల్లూరి సింహాద్రి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగరక్షణ కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రమాదంలో పడిందని దాని రక్షణకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మా ది వెంకటేశ్వర్లు అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి పురస్కరించుకొని శుక్రవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన మెహర్ కుటుంబంలో మహారాష్ట్ర జిల్లాలో జన్మించిన బీఆర్ అంబేద్కర్ ప్రపంచంలోని మేధావుల్లో ఒకరిగా గుర్తించబడ్డారని తెలిపారు.భారత రాజ్యాంగ రచన కోసం నియమించబడ్డ ఏడుగురిలో ఒకరు రాజీనామా చేయగా మరొకరు మరణించారని, ఇంకొకరు అమెరికాలోనే ఉండిపోవాల్సి వచ్చిందని మరొకరు రాష్ట్ర రాజకీయాల్లో తల మునకలై పోయారని మిగిలిన ఒకరిద్దరూ ఢిల్లీ రాజకీయాలలో ఉండిపోయారని అందువల్ల భారత రాజ్యాంగ రచన మొత్తం అంబేద్కర్‌పై భారం పడిందని వివరించారు.మహా మేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయ శాస్త్రవేత్తగా బీఆర్ అంబేద్కర్ కీర్తి గడిచారని, ఆయన రచించిన గ్రంథాలు దేశానికే ప్రామాణికంగా నిలిచాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



మట్టిపల్లిసైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, వేల్పుల వెంకన్న, కొప్పుల రజిత,జిల్లపల్లి నర్సింహారావు, చినపంగనర్సయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, వ్యవసాయకార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వినోద్‌నాయక్, సీఐటీయూ పట్టణ కన్వీనర్ మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారుల సంక్షేమంలో సూర్యాపేట మున్సిపాలిటీ ప్రథమస్థానం



నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని వీధి వ్యాపారుల అభివృద్ధి కోసం మున్సిపాలిటీ ద్వారా చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలు ఉత్తమ ఫలితాలను అందిస్తున్నాయి.పట్టణ ప్రగతి - ఆత్మనిర్భార్ భారత్ పథకం ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో సూర్యాపేట పురపాలక సంఘం ప్రథమ స్థానంలో ఉండడం హర్షణీయమని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సచిన్‌చౌదరి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వీధి వ్యాపారుల సంక్షేమం కోసం చేపట్టిన పలు పథకాల అమలు తీరుతెన్నులను అధ్యయనం చేయడానికి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ న్యూఢిల్లీ నుండి వచ్చిన డాక్టర్ సచిన్ చౌదరి శుక్రవారం పట్టణానికి విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని పలు వీధులలో, కూడలిలలో, రోడ్ల కిరువైపులా నిర్వహిస్తున్న చిరు వ్యాపారులతో మాట్లాడి వారి ఆర్థిక పరిస్థితులు, స్వయం ఉపాధికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థికసాయం, ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా పొందిన ఆర్థిక చేయూత, మున్సిపాలిటీ చేస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో చిరు వ్యాపారుల కోసం మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చొరవతో నిర్మిస్తున్న సమీకృత నాన్‌వెజ్ మార్కెట్ ఒక గొప్ప ప్రగతికి మూలాధారమని ఆయన చెప్పారు.వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించి వివరాలు తెలుసుకున్నారు.పీఎం స్వనిధి ద్వారా వీధివిక్రయదారులకు అందజేస్తున్న రుణాలను గురించి బ్యాంకు అధికారులు, వీధి వ్యాపారులతో మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమీక్ష నిర్వహించారు.పట్టణంలో చిరు వ్యాపార నిర్వహణలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు, చిరువ్యాపారులకు సంక్షేమ పథకాలను అందించడంలో సాధించిన ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు.బ్యాంకు ద్వారా రుణాల మంజూరులో అలసత్వం వహించకూడదని వెనువెంటనే రుణాలను మంజూరు చేసి చిరు వ్యాపారుల జీవనోపాధికి చేయూత అందించాలని బ్యాంక్ అధికారులకు ఆదేశించారు.గతేడాది పట్టణంలో మెప్మా రిసోర్స్‌పర్సన్‌ల ద్వారా నిర్వహించిన సర్వేతో 6715 మంది వీధివ్యాపారులను గుర్తించి వారికి బ్యాంకు ద్వారా ఆర్థిక చేయూత అందించేందుకు వ్యాపార పెట్టుబడి రుణాలు ఒక్కొక్కరికి రూ.10000 చొప్పున మంజూరు చేయించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ పి.రామాంజులరెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర వీధి వ్యాపారుల పురోభివృద్ధి చట్టం 2020ను అనుసరించి రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలలోని వ్యాపార నిర్వహణను క్రమబద్దీకరణ గావించడం జరిగిందన్నారు.పట్టణ ప్రగతి- ఆత్మనిర్భర్ భారత్ రుణ మంజూరిలో రాష్ట్రం దేశంలో ప్రథమ స్థానం సాధించిందని రాష్ట్ర మెప్మా మిషన్ మేనేజర్ డాక్టర్ కృష్ణ చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీకేడి ప్రసాద్, మెప్మా జిల్లా అధికారి రమేష్‌నాయక్,డీఈ సత్యారావు, వీధి విక్రయదారుల కమిటీ సలహాదారు న్యాయవాది నాతి సవేందర్‌కుమార్, లీడ్ బ్యాంకుజిల్లామేనేజర్ బాపూజీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ ప్రసాద్, బ్యాంక్ మేనేజర్లు భూక్యా రమేష్, బాలాజీ, కోటేశ్వరరావు , శివకుమార్, వీరేంద్రనాయక్. మెప్మా పరిపాలన అధికారి ఆదిలక్ష్మి, మెప్మా సిబ్బంది,జిల్లా ఏడీఎంసీ రేణుక, శ్వేత, రోజా, సువర్ణ, ఉమా, వకుళ, పాపమ్మ, జానిభేగం, వీధివ్యాపారులు వట్టె లింగరాజుయాదవ్, బాల్నే మల్లయ్య, శోభారాణి పాల్గొన్నారు.

వ్యవసాయకార్మికసంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని కాపుగల్లు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీకూలీలతో అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వేలది పద్మావతి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధికూలీల సమస్యలను పరిష్కరించాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధికూలీలు,మేట్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి...

పట్టణంలో సీపీఐ(ఎం), ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 132వ జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం నుండి కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వెల్ది పద్మావతి, టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, వెంకన్న, ఏసోబు, ఉపేందర్,సైదులు,సత్తిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా వాడవాడలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు బీఆర్ఎస్, దళిత నాయకులతో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కలిసి పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం హుజూర్ నగర్ రోడ్డులో గల అంబేద్కర్ వద్ద కోదాడ



పీఏసీఎస్ చైర్మెన్ ఆవుల రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పట్టణంలోని కోర్టు లో అంబేద్కర్ చిత్రపటానికి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాస్‌నాయుడు, సెక్రెటరీ సాధు శరత్‌బాబుతో పాటు పలువురు లాయర్లు పూలమాలలేసి నివాళు లర్పించారు.మండలపరిధిలోని గణపవరం గ్రామంలోని శ్రీవరవర రంగనాయక భాషా నిలయం గ్రంథాలయం గణపవరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా గ్రంథాలయ చైర్మెన్ వట్టికూటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-అర్వపల్లి

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మన్నెరేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు.శుక్రవారం సెల్ఫ్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.పర్సాయపల్లి ,జాజిరెడ్డిగూడెం, అర్వపల్లి, బొల్లంపల్లి, కుంచమర్తి గ్రామాల్లో వారు ధాన్యంకొనుగోలుకేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు.ధాన్యాన్ని దళారీలకు విక్రయించి మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్ తహసీల్దార్ పి.యాదగిరిరెడ్డి,ఏపీఎం మల్లేష్,వీసీలు సుధాకర్, పద్మావతి,గ్రామాల సర్పంచులు పుప్పాల శేఖర్, కుంభం ఉషారాణి, నాగరాజు,బైరబోయిన సునీత, రామలింగయ్య, ఉగ్గం ఉపేంద్ర లింగరాజు,దబేటి జ్యోతిరాణి, ఎంపీటీసీలు తనకు పద్మ శ్రీనివాస్, రాచకొండ గీతా సురేష్, బొడ్డు పద్మ రామలింగయ్య,మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు, రైతులు, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

అదేవిధంగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్ రెడ్డి అన్నారు.మండలంలోని కొమ్మాల, రామన్నగూడెం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు ఎంపీపీ మన్న రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, పీఏసీఎస్ చైర్మెన్ చేతులమీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రామన్నగూడెం సర్పంచ్ పీరమ్మ సీఈవో రామస్వామి, ఏఈఓ శోభారాణి పాల్గొన్నారు.



నాగారంలో...

నూతనకల్ : రైతులు ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి కోరారు.మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి,ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి,సర్పంచ్ చూడి లింగారెడ్డి,కొంపెల్లి రాంరెడ్డి,బాణాల సత్యనారాయణరెడ్డి,తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీవో ఇందిరా, ఏపీఎం కర్నాకర్, ఏపీఓ శ్రీరాములు, మండల వ్యవసాయ అధికారి మురళిబాబు, వ్యవసాయ విస్తరణ అధికారి జానయ్య, తాడూరి లింగయ్య, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : రైతులు దళారులతో మోసపోకుండా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు.మండల పరిధిలోని మాచారం గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.అంతకుముందు కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లక సైదమ్మబొబ్బయ్య, ఎంపీటీసీ నాగునాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరియుగంధర్, కోఆప్షన్‌సభ్యులు షేక్ రఫీ, ఏపీఎం అజయ్‌కుమార్, ఏవో కృష్ణసందీప్, ఏఈఓ కారింగుల గోపి, సీసీలు చెన్నయ్య, సైదులు, మహిళ సమైక్య మండల అధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి నాగమ్మ, వివోకేలు సరిత, జయమ్మ, కోశాధికారి స్వరూప, నాయకులు చిత్తరంజన్, నరేందర్, గంగారపు శ్రీను పాల్గొన్నారు.

కోదాడరూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మెన్ ఆవుల రామారావు కోరారు.కోదాడ పీఏసీఎస్ పరిధిలోని తొగర్రాయి, గణపవరం, కొమరబండ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ బుడిగం నరేష్, డైరెక్టర్లు కమతంవెంకటయ్య, ప్రభాకర్‌రావు, బాబు, సీతారాములు, మాజీసర్పంచ్ సంపేటరవి, సులోచనరావు, పసుపులేటి రామారావు గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

నాగారం: రైతును రాజును చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి అన్నారు.మండలపరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిని శోభా లింగమల్లు, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి, సీఈఓ రామస్వామి, డైరెక్టర్లు సోమలింగం, శ్రీను,సుందరనజీర్,నాయకులు బండగొర్ల ఎల్లయ్య, ఈరేటి అంజి, సిబ్బంది సైదులు, సోమయ్య,రైతులు సొంమల్లు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎస్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మెన్ కొణతం సత్యనారాయణరెడ్డి కోరారు.మండలపరిధిలోని ఏపూరులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుష్ప, ఏపీఎం మంజుల, ఆర్ఐ అంజయ్య, సర్పంచ్ సానబోయిన రజితసుధాకర్, ఎంపీటీసీ దామిడి మంజుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ అవిరే పద్మఅప్పయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో...



ప్రమాదవశాత్తు వరి కోతయంత్రంపై నుండి పడి యువకుడి మృతి

నవతెలంగాణ-నాగారం

వరి కోత యంత్రంపై నుండి ప్రమాదవశాత్తు కింద పడి యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం తెల్లవారుజాము ఫణిగిరి శివారులో చోటుచేసుకుంది.ఎస్సై ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తందారుపల్లి గ్రామానికి చెందిన రాగుల రాజు(22). వృత్తిరీత్యా వరి కోత మిషన్ డ్రైవర్‌గా పనిచేస్తూ ఒంగోలుకు వరి కోతలు కోయడానికి వెళ్లి తిరిగి స్వగ్రామైన తందారుపల్లికి బయల్దేరి వెళ్తుండగా నాగారం మండలపరిధిలోని ఫణిగిరి కోట మైసమ్మ గుడి వద్ద హార్వేస్టర్ అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న గుంటలోకి వెళ్ళగా కుదుపులకు లోనై ఎగిరి హార్వేస్టర్ ముందు మెట్ల వద్ద పడి తలకిందులుగా ఇరుక్కుపోయి తనకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.మృతుడి పార్థివదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.మృతుడి తండ్రి మల్లేశం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్


మండల పరిధిలోని దిర్శనపెల్లి గ్రామానికి చెందిన బానోత్ సామ్య ఇటీవల మృతి చెందగా తెలంగాణ ఉద్యమకారుడు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ శుక్రవారం మృతుడు సామ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పిల్లలమర్రి అశోక్, పాండవుల లింగయ్య, బానోత్‌శంకర్, ఎల్లయ్య రమేష్, మహేష్, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ భావజాలం దేశానికి పెనుప్రమాదం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలం దేశానికి పెనుముప్పు అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ విమర్శించారు.శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటింటికి పాదయాత్రను ఆయన ప్రారంభించి మాట్లాడారు.దేశ ప్రయోజనాల దృష్ట కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ హటావో దేశ్‌కి బచావో ప్రజా ఉద్యమం మొదలుపెట్టామన్నారు.ప్రజల మనస్సు నుండి కమ్యూనిజం భావజాలాన్ని ఎవరూ విడదీయలేరన్నారు. చరిత్రలో ప్రజల పక్షాన ఉండి పోరాటం చేసిన ఘనత కమ్యూనిస్టులకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు పారకూరిబాబు,కంబాల శ్రీను,దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్ ,కొప్పోజు సూర్యనారాయణ, ఎల్లావుల రమేష్, జడ వెంకన్న, దొంతగాని సత్యనారాయణ, పస్య వెంకట్‌రెడ్డి, సీహెచ్.సైదులు, వెంకయ్య, గుండా రమేష్, జక్కుల రమేశ్, ఉమా, పద్మ పాల్గొన్నారు.



రక్తదానంతో ప్రాణదానం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

రక్తదానంతో ప్రాణదానం చేసినట్లు అవుతుందని మాజీ శాసనసభ్యులు జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం రక్తదాన శిబిరం డా. బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మన్నే కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాల ఉద్యోగుల సంఘం, భీమ్ రావ్ యూత్, యువ మా యూత్ ల సహకారంతో మండల కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డా. కిషన్ బృందం సౌజన్యంతో నిర్వహించగా, శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. దాదాపు 100 మందికి పైగా పాల్గొన్నగా, 56 మంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో మన్నే కుల అధ్యక్ష కార్యదర్శులు మద్దెల యాదగిరి, నేతకాని మల్లికార్జున్ , మాల ఉద్యోగుల సంఘం, భీమ్ రావ్ యువజన సొసైటీ, యువ మా యూత్ ల అధ్యక్షులు గుడుకుంట్ల వెంకటేష్, నేతకాని ఎల్లేష్, బొమ్మెల కిరణ్ పాల్గొన్నారు.

16న ఐలూ ఆధ్వర్యంలో జెసిజె మోడల్ టెస్ట్

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 16న జూనియర్ సివిల్ జడ్జి (జెసిజె)మోడల్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ఆ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మామిడి వెంకట్ రెడ్డి,ఎండి ఇస్మాయిల్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన వారు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 16వ ఉదయం 9:30 నిమిషాలకు నారాయణగూడ ఫ్లైఓవర్ పక్కన జాహ్నవి మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.. రిజిస్ట్రేషన్ ఫీజు 100 రుపాయలు,వివరాలకు యన్ వెంకటెశ్ 9959840803,యం మాధవ రెడ్డి 9848912694 నెంబర్‌లను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలోజిల్లా ఉపాధ్యక్షులు కుక్కదువ సోమయ్యతడ్క మెహన్ ,పాల్వంచ జగతయ్య,సహాయం కార్యదర్శి, సిస శ్రీనివాస్, చింతల రాజ శేఖర్ రెడ్డి,బొల్లేపల్లి కూమార్ బొడ్డు కిషన్ యాదసు యాదయ్య, రమేష్, ఎండి నెహల్ పాల్గొన్నారు.

మనువాదంపై మహోద్యమమే
అంబేద్కర్‌కు ఘనమైన నివాళి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిఎండి.జహంగీర్



నవతెలంగాణ -భువనగిరిరూరల్

మహనీయుడు అంబేద్కర్ పుట్టిన రోజున పూలదండలు వేయటం, జై భీమ్ అని నినదించడం, డీజే లతో ఊరేగింపులు చేయడమే కాదు మనువాడం పై మహోద్యమమే అంబేద్కర్ ఘనమైన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. శుక్రవారం ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళు లర్పించారు. ఏప్రిల్ 14 రోజు డిసెంబర్ 6 రోజున ఆయన జయంతి వర్ధంతిల సందర్భంగా మాత్రమే అంబేద్కర్ ఆశయాలని స్మరించుకొని మిగిలిన 363 రోజులు ఆయన ఆశయాలకు భిన్నమైన కార్యాచరణలో నిమగ్నం కావడం ఒక తంతుగా మారుతుందాని అన్నారు. ఈ సందర్భంగానైనా అసలు అంబేద్కర్ ఏం చెప్పారు.? మన పాలకులు ఏం ఆచరిస్తున్నారు?అంబేద్కర్ ఆశయాన్ని సాధించే వారసులెవరు? వారు ఏం చేయాలి? ఇప్పుడు అందరం నెమరవేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ అనగానే కేవలం రాజ్యాంగం రాశాడు రిజర్వేషన్లు ఇచ్చాడనీ, ఆయన దళితుల దేవుడు అని ఆయన పట్ల భక్తి చాటుకోవడానికి చాలా మంది పోటీపడుతున్నారన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు పరమవిరోధిగా ఉన్న ఆర్ఎస్ఎస్, బీజేపీ కూడా పూలదండలు వేసి కొబ్బరికాయలు కొట్టడం తిలకం దిద్దడం వంటి వాటితో ఆర్ఎస్ఎస్ మేము వారసులం అంటున్నారన్నారు. అమెరికా కొలంబియా విశ్వవిద్యాలయం ఎదుట 300 అడుగుల స్థలంలో అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పారు. రష్యా దేశ అధ్యక్షుడు పుతిన్ తన ఛాంబర్ లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాడనీ, ఐక్యరాజ్యసమితిలో ప్రతి ఏటా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారని, అంబేద్కర్ పుట్టిన రోజున ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిందనారు. ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ కు కీర్తి ప్రతిష్టలు పెరుగుతున్నాయన్నారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళా సమానత్వం సాధించకుండా దేశం సమాన అభివృద్ధి సాధించలేమని, మహిళా సమానత్వం కోసం నాడు పార్లమెంటులో హిందూ కోడ్ బిల్లు ప్రవేశపెట్టగా, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అంగీకరించనందుకు కేంద్ర న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి బయటకు వచ్చారన్నారు. బ్రాహ్మణిజం క్యాపిటలిజం భారత దేశ ప్రజలకు శత్రువులని ప్రకటించారనీ గుర్తు చేశారు.లాభాలు వచ్చే పాడియావు లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా కార్పొరేట్ శక్తులకి అమ్ముతున్నారు ఇప్పటికే 16 కీలక ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, పిఎస్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, జిల్లా ఆఫీస్ కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, సందెల రాజేష్, అన్నం పట్ల కృష్ణ పాల్గొన్నారు.



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక పోరాటాల విప్లవ వీరుడు, అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132 వ జయంతి స్ఫూర్తితో మనువాదుల,మతోన్మాదుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, సీఐటీయూ, రైతు సంఘం, యూటీఎఫ్,జిఎంపిఎస్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132 జయంతి సందర్భంగా పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి పాండు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ , జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశానికి దిక్సూచి అంబేద్కర్ ఆలోచన విధానం

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ -భువనగిరిరూరల్

దేశానికే దిక్సూచిలా అంబేద్కర్ ఆలోచన విధానం ఉందని కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన వినాయక చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ అని ఆయన ఆలోచన విధానంతోటే ఈనాడు అందరూ రాజ్యాంగఫలాలు అనుభవిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, వలిగొండ ఎంపీపీ నూతి రమేష్ రాజు, పీసీసీ కమిటీ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, మండల కోర్ కమిటీ సభ్యులు ఎల్లంల జంగయ్య యాదవ్, కూనూరు ఎంపీటీసీ పాశం శివానంద్, నానం కృష్ణ గౌడ్, ఎడ్ల శ్రీనివాస్, పాక వెంకటేశ్ యాదవ్, వెంకటేశం, ఎలిమినేటి కృష్ణారెడ్డి, పిట్టల వెంకటేశం, ఉప్పలయ్య యాదవ్ పాల్గొన్నారు.



అంబేద్కర్ ఉత్సవాలకు 50 మంది తరలింపు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు పిలుపుమేరకు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఉత్సవాలకు భువనగిరి మండలం నుంచి 50 మంది తరలి వెళ్లారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా హైదరాబాదులో ఏర్పాటు చేసిన సమావేశానికి బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య, ఎంపీటీసీలు బొక్క కొండలరెడ్డి , రాంపల్లి కృష్ణ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య, భువనగిరి ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి, ఎంపీ ఓ అనురాధ దేవి, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, నందనం సర్పంచ్ కడమంచి ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్, మాజీ ఎంపీటీసీ జమ్ముల హేమలత రమేష్, మండల నాయకులు సిల్వర్ యేసు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

కృషి, పట్టుదలతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నవతెలంగాణ -ఆలేరు టౌన్



కృషి పట్టుదలతో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జూనియర్ సివిల్ జడ్జి , లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, సూరసుమలత అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ రెసిడెన్షియల్ , ఆర్‌పిఆర్‌పి స్కూల్ ఆవరణలో విద్యార్థులకు సామాజిక భద్రత పట్ల అవగాహనా సదస్సు నిర్వహించారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాల గురించి వివరించారు.. అంతకుముందు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 132 వ జయంతి సందర్బంగ ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావుల రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోట్టిపాముల సాయికృష్ణ, సీస శ్రీనివాస్, సిద్దులు, చింతల సాయి బాబా, హరికృష్ణ, హరిబాబు, రవికుమార్, ఆపాఠశాల ప్రిన్సిపాల్ శీలం సునీత పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కేపీఎస్ ట్రస్టు ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దాసరి ప్రవీణ్‌కు బియ్యం, నిత్యావసర వస్తువులను ట్రాఫిక్ సీఐ విజయమోహన్, గ్రామ మాజీ సర్పంచ్ ముటుకులోజు దయాకరచారిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేపీఎస్ ట్రస్టు ఛైర్మన్ కొండమడుగు శ్రావణ్‌కుమార్ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిట్టా కృష్ణయాదవ్, నాయకులు రావుల ముత్యాలు, కొయ్యడ లింగస్వామి, అస్లామ్ ఖాన్, ఊదరి రాజు, జిట్టా లక్ష్మణ్, పందుల ప్రగతి, చీకూరి ఉదయ్‌గౌడ్, బియ్య చక్రిగౌడ్, ఇట్టగోని శ్రీకాంత్ పాల్గొన్నారు.



అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడ్డ అంబేద్కర్

- జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

బాబా సాహెబ్ అంబేద్కర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడ్డారని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారంఅంబేద్కర్ 132 జయంతి సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన జయంతి వేడుకలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ బికూ నాయక్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యానికి బలం చేకూర్చారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు అనూరాధ, డాక్టర్ కె.నగేశ్, బీరు మల్లయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు రేణుక, లక్ష్మి బలరాం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వివిధ దళిత, వెనుకబడిన, మైనారిటీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు బటు రామచంద్రయ్య, నాగారం అంజయ్య, బండారు రవి వర్ధన్, బర్రె జహంగీర్, కల్లూరి మల్లేశం, డాక్టర్ ప్రమీల, కే.జయ, కొత్త నరసింహ, ప్రోత్సక్ ప్రమోద్ కుమార్, రావుల రాజు, కదారి వెంకటేష్ యాదవ్, ఈరపాక నరసింహ, పల్లెర్ల వెంకటేశం,



భువనగిరిరూరల్

భాస్కర నాయక్, చిలువేరు రమేష్, కృష్ణయ్య, శివశంకర్, బి.కృష్ణయ్య, సిద్ధి రాములు, కడ్తాల శ్రీనివాస్, ఇటికాల దేవేందర్, అన్నె పట్ల కృష్ణ, కుతాడి సురేష్, దుబ్బ రామకృష్ణ, శివలింగం, పడగల ప్రదీప్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అమరేందర్ గౌడ్, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి జైపాల్ రెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూక్యా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలో వినాయక చౌరస్తా వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంబేద్కర్ ఆలోచనా విధానాలే దేశానికి శ్రేయస్కరమని భావించటం వల్లే తెలంగాణ ప్రభుత్వం ఆ మహనీయుడికి 125 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని నిర్మించిందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సూబ్బురు బీరు మల్లయ్య మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, యాదగిరిగుట్ట జెడ్పిటిసి తోటకూర అనురాధ, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, నాయకులు గుండెబోయిన సురేష్ యాదవ్, నాగపురి కృష్ణ పాల్గొన్నారు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో...

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య, ఎంపీటీసీలు బొక్క కొండల్ రెడ్డి, రాంపల్లి కృష్ణ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య, భువనగిరి ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి, ఎంపిఓ అనురాధ దేవి, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, నందనం సర్పంచ్ కడమంచి ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 132వ జయంతిని శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. పట్టణకేంద్రంలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో ఛైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు బండమీది మల్లేశం, ఎమ్‌డి.బాబాషరీఫ్, కోరగోని లింగస్వామి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, జిల్లాకమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, నాయకులు దండ అరుణ్‌కుమార్, ఎర్ర ఊషయ్య, గోశిక కరుణాకర్, దేప రాజు, మల్లేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి టీపీసీసీ ప్రధానకార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ బ్లాక్, మండల, మున్సిపల్



భువనగిరిరూరల్

అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : మండల కేంద్రంలో శుక్రవారం బడుగు బలహీన బహుజన వర్గాల ఆశాజ్యోతి , భారత రాజ్యాంగ రూపకర్త డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ శాసనసభ్యులు, జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, ఆలేరు నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే కల్లూరి రామచంద్రారెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండిరాజుల శంకర్, సీపీఐ(ఎం) పట్టణ, మండల కార్యదర్శి లు ఎం ఏ. ఇక్బాల్ ధూపాటి వెంకటేష్ , మాజీ సింగిల్ విండో చైర్మన్ మొ రిగాడి చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి పౌల్, టీఎంకే జేయు జిల్లా కన్వీనర్ యేలగల కుమారస్వామి పటేల్, మున్నూరు కాపు సంఘం పట్టణ కార్యదర్శి యేలుగల అంజయ్య పటేల్ , యేలుగల పాపయ్య పటేల్, చిరుగా శ్రీనివాస్ పటేల్ , తోట బాలరాజు పటేల్,బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్టా మల్లేశం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కృష్ణ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అయిలీ సత్తయ్య , చెక్క వెంకటేష్,బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి మొరిగాడి శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షులు సంగి నవీన్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్, అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ సంఘము ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బొమ్మ కంటి బాలరాజు, చిరుగ రాంనర్సయ్య,పరిగెల రాములు, మాల మహానాడు జిల్లా నాయకులు తుంగ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తాటికాయల నరేందర్, మధు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు గడ్డం నాగరాజు, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి , ఆర్టిఏ మెంబెర్ పంతం కృష్ణ ,కౌన్సిలర్ బేతి రాములు ,మాజీ సర్పంచ్ చింతకింది మురళి



ఆలేరుటౌన్

, మాజీ ఇంచార్జి సర్పంచ్ దాసి సంతోష్ ,కొలుపుల హరినాద్ , కో ఆప్షన్ మెంబెర్ సీస రాజేష్ ,జల్లి నర్సింలు ,జూకంటి శంకర్ ,ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, దిన శరణ్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చింతల సాయిబాబా, డాక్టర్ మురహరి వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జి గర నరేష్, ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు.



వలిగొండ

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ వివిధ పార్టీల సంఘాల నాయకులు మొరిగాడి రమేష్, బుగ్గ నవీన్, గణేష్, యాదగిరి, నాగరాజు,వడ్డేమాన్ బాలరాజు, భువనగిరి గణేష్, వడ్డేమాన్ విప్లవ్, కాసుల నరేష్, తోట మల్లయ్య, పత్తి రాములు, పత్తి సతీష్, పో రెడ్డి శ్రీనివాసు, కందుల యాదగిరి, రమేష్, యే లుగల వెంకటేష్,పగడాల శ్రీనివాస్,పత్తి ఆదర్శ్,తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : అణగారిన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేటి విద్యార్థి మేధావి సంపాదకుల సంఘ సంస్కర్త తత్వవేత్త రచయిత రాజనీతిజ్ఞుడు మానవ హక్కుల పరిరక్షకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని మాజీ ఎమ్మెల్యే నగేష్ కాంటెస్ట్ ఎమ్మెల్యే కల్లూరి రామచంద్రారెడ్డి, ఎంపీపీ గంధ మల్ల అశోక్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంతో పాటు కొలనుపాక కొల్లూరు తూర్పు గూడ శర్బనాపురం షారాజీపేట గ్రామాలలో



సంస్థాన్‌నారాయణపురం

అంబేద్కర్ 132 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా అంబేద్కర్ స్థూపాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి పౌలు, సర్పంచులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, బండ పద్మ పర్వతాలు ,కోటగిరి జయమ్మ ,వంగాల శ్రీశైలం, బి.ఎస్.పి మండల



ఆలేరుటౌన్



చౌటుప్పల్

అధ్యక్షులు సంగి నవీన్ కుమార్, వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి నరేష్, గడ్డం నాగరాజు, తుంగ కుమార్, తోడేటి నరేందర్ ,జంగా కమల, చాడ రాజు ,మిట్టపల్లి భాస్కర్ ,నేతగాని ఎల్లేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు నరేందర్, శ్రీనివాస్ విజయ్ సందీప్ బాల్ నర్సయ్య,తదితరులు హాజరయ్యారు.

యాదగిరిగుట్ట : రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం గుట్ట పట్టణంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బూడిద జానీ అధ్యక్షతన



ఆలేరురూరల్

నిర్వహించారుఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా,జెడ్పెటీసీ తోటకూర అనురాధ,ఎంపీపీ చీర శ్రీశైలం,ఎమ్మార్పీఎస్ పొలిట్ భ్యూరో సభ్యులు మంద శంకర్,సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ,కాంగ్రెస్ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య, సీపీఐ(ఎం)నాయకులు భీమగాని రాములు,బీజేపీ జిల్లా ఇన్‌చార్జి నందకుమార్ లు పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మిట్ట వెంకటయ్య గుండ్లపల్లి భరత్ ,ఎరుకల హేమెంధర్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య ,మాజీ ఎంపీటీసీ సిస కృష్ణ బిజెపి సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు ఆకారం లక్ష్మినారాయణ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బందారపు బిక్షపతి,బిజెపి మండల అధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్ట ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం జడ్పిటిసి తోటకూర అనురాధ ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాళ్ల జనగాం గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెల్జూరి శ్రీశైలం వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. వంగపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కానుగు కవిత బాలరాజ్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : సిపిఎం వలిగొండ మండల కార్యాలయం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి



యాదగిరిగుట్ట

పూలమాలవేసి నివాళర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు, సిపిఎం నాయకులు కోరబోయిన కిరణ్,వెంకటగల్ల మహేష్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు .

సంస్థాన్ నారాయణపురం : అంబేద్కర్ ఆశయాలు సాధిస్తామని శపథం చేశారు. శుక్రవారం మండలంలోని నారాయణపురం,పుట్టపాక,సర్వేలు, జనగాం తదితర గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.అంతకుముందు అంబేద్కర్ చిత్రపటాలు,విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.మండలంలోని పుట్టపాక గ్రామంలో సిపిఐ(ఎం)నాయకులు దొంతగోని పెద్దలు,పిట్ట రాములు,కేసిరెడ్డి యాదవ రెడ్డి, పంకర్ల యాదయ్య,గాజుల అంజయ్య, కొంగరి మారయ్య, జోకు రామచంద్రం, శంకరయ్య,మల్లారెడ్డి,శివ శంకరాచారి,నారాయణపురంలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు శికిల మెట్ల శ్రీహరి, స్థానిక ఎస్సై యోగేంద్ర, నాయకులు జి శ్రీనివాసచారి, ఉప్పల లింగస్వామి ఏపూరి సతీష్ మహేశ్వర స్వామి కట్ట గాలయ్య కొండమల్ల సతీష్ రహీమ్ షరీఫ్ నరసింహ దుబ్బాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం లారీ పట్టివేత



నవతెలంగాణ- చౌటుప్పల్ రూరల్

ప్రజా పంపిణీ పథకం లో భాగంగా పేద ప్రజలకు అందించే బియ్యాన్ని అక్రమంగా లారీలో తరలిస్తుండగా చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఆంధ్రాలోని కాకినాడ కు అక్రమంగా లారీలో లోడ్ చేసి తరలిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు లక్కారం స్టేజి వద్ద లారీని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మునుగోడు మండలం వెల్మకన్న గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ గంగాదేవి అనిల్ ను అదుపులోకి తీసుకొని విచారించగా కర్ణాటక రాష్ట్రం నుండి వస్తున్నట్లు తప్పుడు వే బిల్లులు సృష్టించి, హైదరాబాదులోని కాటేదాన్ నుండి లోడును కాకినాడ సరళ ఫుడ్స్ కు తరలిస్తున్నారు. నకరికల్లు కు చెందిన కర్నాటి దేవి ప్రసాద్ మధ్యవర్తిగా ఉండి తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అక్రమంగా తరలిస్తున్న 32 టన్నుల బియ్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఇంటింటికి సీపీఐ

నవతెలంగాణ-రాజాపేట

ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటికి సీపీఐ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. మే 14 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆపార్టీ నాయకులు బొద్దుల ఆది నారాయణ, మహిళా సమాఖ్య నాయకురాలు చంద్రకళ, సిద్ధులు, రవి పాల్గొన్నారు

ముస్లింలకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-బీబీనగర్



పట్టణ కేంద్రంలోని జామ మస్జిద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబాలకు శుక్రవారం పంపిణీ చేసింది. అదేవిధంగా స్థానిక బాంబినో కంపెనీ వారు సేమియా పాకెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య జెడ్పీటీసీ లిగోలి ప్రణీత పింగల్ రెడ్డి , గ్రామ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యులు అక్బర్, ఉప సర్పంచ్ దస్తగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు నారగొని మహేష్ ,పింగలన్న సేవాదళ్ అధ్యక్షుడు మోయిన్ ,మైనారిటీ టౌన్ అధ్యక్షుడు మస్తాన్, గ్రామ వార్డు సభ్యులు,ముస్లిం మత పెద్దలు ఫరీద్, ఖాజా మైనొద్దిన్, మిస్బా, కుతుబుద్దిన్, కరీం , అస్గర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-తుంగతుర్తి

అంటరానితనం,వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి... అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత... ఆర్థికవేత్త, న్యాయకోవిదుడు, రాజనీతిజ్ఞుడు... భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ. కృషి చేయాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ మందుల సామేల్, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు,సీపీఐ(ఎం) మండలకార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండలకేంద్రంలోని వారి విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కిషన్‌రావు, మండలఅధ్యక్షులు దొంగరి గోవర్ధన్,మిట్టగడుపుల అనోక్, ఉప్పుల రాంబాబు, మాచర్ల అనిల్, కుంచాల ప్రవీణ్‌రెడ్డి, గంగయ్య,రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలకేంద్రంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, రైతు బంధు కో ఆర్డినేటర్ ఎర్ర నర్సయ్య, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు జలంధర్‌రావు, నర్సింహారాజు, కర్ణాకర్, ఉపేందర్‌రావు, పంచాయతీ కార్యదర్శి నాగయ్య, వీరయ్య, వీరేష్, విజయ్ తదతరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎస్ : మండలపరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్‌లో పీవైఎల్ జిల్లా అధ్యక్షులు నాగయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లాకార్యదర్శి కంచర్ల నర్సక్క, గోనె లక్ష్మయ్య, వెంకటరమణ, ,రాజు, మురళీ పాల్గొన్నారు. అదేవిధంగా మండలకేంద్రంలో మేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మేడి ఫౌండేషన్ చైర్మెన్ మేడి



సూర్యాపేటలో...

కృష్ణ,మొలకలపల్లి కర్నాకర్, బొడ్డు లింగయ్య, యాతాకుల ప్రవీణ్,బొడ్డు శ్రీను, ములకలపల్లి మధు, వెంకన్న, మాతంగి నాగయ్య, వీరయ్య పాల్గొన్నారు.అదేవిధంగా మండలకేంద్రంలో స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు.మండలంలోని ఏపూర్ గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సానబోయిన రజిత సుధాకర్, ఉపసర్పంచ్ అవిరె పద్మ అప్పయ్య, ఎంపీటీసీ దామిడి మంజుల శ్రీనివాస్ , ప్రజా సంఘాల నాయకులు కంచనపల్లి సైదులు, సానబోయిన ఉపేందర్, డాక్టర్ మోహన్ రావు ,స్నేహ యూత్ అసోసియేషన్ నాయకులు పోకబత్తి నవీన్. కళ్ళెపెల్లి మధు, రాజు, నాగరాజు, లక్ష్మయ్య, మల్లయ్య, సాంబయ్య ప్రగతి యూత్ సభ్యులు నవిల వెంకటేష్,నవిల రమేష్, సైదులు, రవి పాల్గొన్నారు.

మోతె: భారత రాజ్యాంగం నిర్మాత అంబేద్కర్ అందరివాడని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు.మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అంబేద్కర్ 132వ జయంతి నిర్వహించారు. మండలకేంద్రంలో పల్లెల పరివర్తన సొసైటీ వారి ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ కళాకారులచే బుద్ధం శరణం గచ్ఛామి నాటికను ప్రదర్శించారు.ఈ సందర్భంగా సైదులు అంబేద్కర్ జీవిత చరిత్రను రాజ్యాంగ రచనలను ప్రజలకు వివరించి చెప్పారు. రాఘవపురంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు మెట్టు అలివేలు నారాయణరెడ్డి,గుండాల గంగులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, కాంగ్రెస్ కోదాడ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి, బీఎస్పీ కోదాడ నియోజకవర్గ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్,సమాచార పోరాట సమితి నిర్వాహకులు పల్లెల పరివర్తన,సొసైటీ కమిటీ సభ్యులు పల్లె రాము, లక్ష్మణ్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

మునగాల : స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు,జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందాచంద్రయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె.సైదా, బోనాల మంగయ్య పాల్గొన్నారు.అదేవిధంగా మండలంలోని నర్సింహులగూడెంలోని ఎస్సీకాలనీ, మునగాల గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మునగాల సర్పంచ్ చింతకాయల ఉపేందర్, నర్సింహులగూడెం మాజీ సర్పంచ్ నందిపాటి వెంకయ్య, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, ఎల్‌పీ.రామయ్య, ఉడుం కృష్ణ వెంకటేశ్వర్లు,సోమపంగు నర్సయ్య, కాంపాటి అచ్చయ్య, సోమపంగు గురవయ్య, చిర్రాసాగర్, సోమపంగు మహేష్, సోమపొంగు



మునగాలలో..

లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్.అంబేద్కర్ జయంతినిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాగారం సీఐ రాజేశ్‌నాయక్, తిరుమలగిరిఎస్సై శివకుమార్, మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజురజినిరాజశేఖర్, వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత, ఎంపీడీఓ ఉమేష్‌చారి, జెడ్పీటీసీ దూపటి అంజలిరవీందర్, కోఆపరేటివ్ సొసైటీ చైర్మెన్ పాలపుచంద్రశేఖర్, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న, కందుకూరి శ్రీను, సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య,కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏల్సోజు నరేష్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, ఫతేపురం యాదగిరి, కడెం లింగయ్య, బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య, కొండా సోమయ్య, బీఆర్ఎస్ మండలఉపాధ్యక్షులు కందుకూరు లక్ష్మయ్య, పానగంటి గణేష్, కందుకూరి కృష్ణ, కందుకూరి ప్రవీణ్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ :మండలకేంద్రంతో పాటు, మండలపరిధిలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు పండుగలా నిర్వహించారు.అనంతారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాదిభిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, ఎస్ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్, తహసీల్దార్ శేషగిరిరావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఏఓ కృష్ణసందీప్, ఇన్‌చార్జి ఎంపీఓ జానయ్య, ఏపీఓ రవి,ఏపీఎం అజయ్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్: పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో బీఆర్.అంబేద్కర్ జయంతినిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, భవననిర్మాణసంఘం జిల్లా నాయకులు ఎలక సోమయ్యగౌడ్, నాయకులు తమ్మిశెట్టిరాములు, చింతకాయల పర్వతాలు, కోటేశ్వరరావు, తిరపయ్య, లాలయ్య, రాంబాబు, బాలయ్య, శ్రీను, రాధా, గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు నాగారపు పాండు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శివర్గసభ్యులు రేపాకుల మురళీకృష్ణ, శీలం శ్రీను, తుమ్మకొమ్మ యోనా,జక్కుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చిలుకూరు: రాబోవు తరం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని స్వాతంత్ర్య సమరయోధులు దొడ్డ నారాయణరావు అన్నారు.మండలకేంద్రంలోని అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.మండలంలోని నారాయణపురం గ్రామంలో గ్రామ సర్పంచి తమనబోయిన శంకర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరణ చేశారు.స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద డీఈ వెంకటకృష్ణయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరణ చేశారు అనంతరం మాల మహానాడు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడారు వెంకటేశ్వర్లు,పీఏసీఎస్ చైర్మెన్ అలసకాని జనార్దన్, రైతు సమన్వయ సమితి మండలఅధ్యక్షులు దొడ్డ సురేష్‌బాబు, టీడీపీ మండల కన్వీనర్ కొండా సోమయ్య,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎడవెల్లి పుల్లారావు, చేపూరి కొండలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటకలెక్టరేట్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



తుంగతుర్తిలో..

రాజ్యాంగ స్ఫూర్తితో ముందడుగు వేద్దామని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి బూరవెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ దోరేపల్లి శంకర్,ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు శ్యామల అశోక్,ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, జిల్లా మైనార్టీ నాయకులు ఎంపీ పాషా, యూత్ నాయకులు అయితగాని కామేష్, శ్రీకాంత్, కప్పల రాము, దిండుగాల సురేష్,కిరణ్ పాల్గొన్నారు.

సూర్యాపేట: భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక గొప్ప సంఘ సంస్కర్త అని కాంగ్రెస్ అధికారరాష్ట్ర ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు అన్నారు.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ



మోతెలో..

కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, సేవాదళ్ జిల్లా ఆర్గనైజర్ ఆలేటి మాణిక్యం, కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సభ్యులు, నాగుల వాసు, పోలగాని బాలు గౌడ్, కుందమళ్ళ శేఖర్, అక్కినేపల్లి జానయ్య, గడ్డం వెంకన్న, వెన్న మధుకర్‌రెడ్డి, నాగూనాయక్, తంగెళ్ల కరుణాకర్‌రెడ్డి, జమాండ్ల సత్యనారాయణరెడ్డి, చెంచల నిఖిల్, చెరుకు రాము, పంతం నర్సయ్య, కుమార్‌యాదవ్, సైదులు, చింతల నాగరాజు, మిద్దె కిరణ్, నరేందర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా జిల్లా తెలంగాణ మైనార్టీ ఎంప్లాయిస్ జిల్లా సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ బడేసాబ్, ప్రధానకార్యదర్శి షేక్‌జాఫర్ సూర్యాపేట పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్ వద్ద గల విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

అదేవిధంగా స్థానిక రైతుబజారు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలోపూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జె.యాకయ్య, జిల్లా కార్యదర్శులు ఎస్.కే.సయ్యద్, వీరారెడ్డి, బి.పాపి రెడ్డి,వెలుగు.రమేష్,బి.ఆడమ్,టీఏపీఆర్‌ఏజిల్లా అధ్యక్షులు యరమాద.వెంకటేశ్వర్లు, పల్లె. అనిల్ కుమార్, డి.లాలు, జె.క్రాంతిప్రభ,ఆర్.శ్రీను,డి. శ్రీనివాసాచారి, డి.బాలాజీ, ఏలే.శీనయ్య,ఎన్.సైదా,అల్లి. నాగయ్య, వెంక టేశ్వర్లు, ఆంజనేయులు, ఎన్.శంకర్,పి. అభినవ్, జె.రాఘ వులు, కోటయ్య, దరావత్. వెంకన్న,రవీందర్,వంశీ, పాల్గొన్నారు.

చివ్వేంల: మండలకేంద్రంతో పాటు మండలవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి నిర్వహించారు.మండలంలోని చందుపట్ల గ్రామంలో మహాత్మాజ్యోతిరావుఫూలే, అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసి అన్నదానం చేశారు.అదేవిధంగా తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో దురాజ్ పల్లి ఆలేటి ఆటం అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగారావు, ఎంపీపీ ధరావత్ కుమార్‌బాబునాయక్, జెడ్పీటీసీ నాయక్,పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు, సర్పంచ్ కృష్ణ, శిగ వీరస్వామి, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ :అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను పట్టణంలోని ప్రభుత్వ,ప్రయివేట్ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్‌చైర్‌పర్సన్‌గెల్లి అర్చన రవి, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.పట్టణంలోని మెయిన్ రోడ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద,తిలక్‌నగర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద,పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు, 15వ వార్డు కౌన్సిలర్ కోట నర్సింహారావు,14వ వార్డు కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి తుమ్మకొమ్మయోన, కె.ఇర్మియ, ఏసురత్నం,దగ్గుపాటి బాబురావు, కోలపూడి డేవిడ్,పెట్టిమల్ల రేణుక,రవికుమార్, పద్మ జ్యోతి, హేమలత పాల్గొన్నారు.

అనంతగిరి : మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతినిర్వహించారు.కొన్ని గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండలఅధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్,భూక్యా కోటేశ్వరరావు, గుగులోతు వాసు,ధరావత్ రామకృష్ణ,గౌరవ సలహాదారులు ధరావత్ హుస్సేన్‌నాయక్, గుగులోతు తులసిరామ్,ధరావత్ సుబ్బారావు,బాణావతు శ్రీనివాస్, గుగులోతు నాగేంద్రబాబు,బాణావతు లోకా, పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా మండలకేంద్రంలో డీఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యులు మేరిగ సైదాబాబు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, రాష్ట్ర బీసీసంఘం అధ్యక్షుడు మల్లెబోయిన అంజియాదవ్, జిల్లానాయకులు జయసూర్య, డీఎస్పీ మండల కోఆర్డినేటర్ నకిరేకంటి కరుణాకర్ మహారాజ్, కొత్తపల్లి ఉపేందర్ మహారాజ్, దిరిషనపు దావీదు, కొత్తపల్లి శ్రీను మహారాజ్, ఏపూరి సతీష్ మహారాజ్ పాల్గొన్నారు.

నాగారం: మండలపరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజు ,ఫౌండేషన్ సభ్యులు పోతరాజు సురేష్ మొగిలి ప్రసాద్ రాజు మహేష్ లింగరాజు మల్లేష్ విగ్రహ కమిటీ సభ్యులు ఈదుల రమేష్ చంద్ర ఇంటికాల మహేష్ వంగూరి శేఖర్ ఊట్కూరు రంజిత్,అనిల్, కిరణ్, శ్రీకాంత్, ఆంజనేయులు, రాజేష్, నాని, పండు, తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా

మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ 132 వ జయంతిని పురస్కరించుకొని ఎంపీఈప కూరంమణివెంకన్న నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శోభారాణి, డిప్యూటీ తహసీల్దార్ భేగం, ఎంపీఓ దార శ్రీనివాస్, సూపరింటెండెంట్ ముత్తయ్య, సిబ్బంది జాని, వెంకన్న, సురేష్, విజయ్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల: నేరేడుచర్లోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో డాక్టర్. అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మెన్ నాగండ్ల .శ్రీధర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, మత్స్య శాఖ చైర్మన్ యామిని వీరయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వజ్రం సత్యనారాయణ, పోలి శెట్టి వినయ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, ఉపాధ్యక్షులు ఎండి ఆఫీసర్, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, కొణతం ఆదిరెడ్డి, కట్టా వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటరూరల్: మండలంలోని రాయినిగూడెంలో అంబేద్కర్ విగ్రహానికి జనసేన జిల్లా నాయకులు చింతల నాగార్జున్ నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గుడిసె గౌతమ్‌రాజ్, రామగిరిశివసాయి పాల్గొన్నారు. సూర్యాపేట మండలపరిధిలోని టేకుమట్ల, సోలిపేట గ్రామంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డుసభ్యులు, బీఆర్ఎస్ నాయకులు బొగిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతనకల్: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం,జిల్లా పరిషత్ కార్యాలయాలతో పాటు ఆయా గ్రామాలలోని యువజన సంఘాల, ప్రజాప్రతినిధుల, ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ప్రతినెలా 14వ తారీకు ఆరోగ్య మేళా కార్యక్రమంలో భాగంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదరరెడ్డి, సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, సర్పంచ్ చూడి లింగారెడ్డి,మండల వైద్యాధికారి ఆశ్రిత, వ్యవసాయ అధికారి మురళిబాబు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో...

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-నాంపల్లి


నాంపల్లి

నాంపల్లి మండలంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి జాతీయ అంబేద్కర్ యువ కేంద్రం అధ్యక్షుడు గురుపాదం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే శేషు కుమార్, తహసిల్దార్ ఏ.ఆంజనేయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని స్వాముల వారి లింగోటం గ్రామములో మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కెతేపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని సర్పంచ్ కోరే హేమలత యాదయ్య ఆవిష్కరించారు. సుంకిశాల గ్రామంలో సర్పంచ్ బాసిపాక రాములు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా బిజెపి నాయకులు పూల వెంకటయ్య ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము బిక్షం బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఎదుళ్ల పృథ్వి, త్రివేణి సంగమం సోషల్ వర్క్స్ సొసైటీ అధ్యక్షుడు ఈద శేఖర్, ఈద భాస్కర్, తెలంగాణ అమరవీరుల ఆశయాల సంక్షేమ రాష్ట్ర సమితి అధ్యక్షుడు అధ్యక్షుడు కోరే సాయిరాం తదితరులు పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారితో పాటుగా నాయకులు ఎదుల్ల రాములు, గాదేపాక రమేష్, వెంకటేశ్వర్లు, సర్దార్ నాయక్, కొలుకులపల్లి చెన్నయ్య, రాపొతు సత్యనారాయణ, బుసిపాక నాగేష్, జెళ్ళల్ల సైదులు, ఎదుళ్ళ సుందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆవిష్కృతం చేయనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి నాంపల్లి మండల కేంద్రంలోని సుమారు 60 మంది బయలుదేరి వెళ్లారు.

నాగార్జునసాగర్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని నందికొండ స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ నాగరాజు, ఎస్ఐ రాంబాబు ఆధ్వర్యంలో,మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్పర్సన్ అనూష శరత్ రెడ్డి మరియు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నందికొండ కమిస్నర్ రవీందర్ రెడ్డి,అయ్యప్ప దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు పిట్టంపల్లి హరికృష్ణ, కౌన్సిలర్లు రమేష్ జి,మంగత నాయక్,ఈర్ల రామకృష్ణ,బిఅరెస్ నాయకులు మోహన్ నాయక్,ఆదాసు విక్రమ్,శరత్ రెడ్డి,సూపర్వైజర్ లక్పతి నాయక్,పోలీస్ సిబ్బంది శంకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో మహనీయుడని బీఆర్ఎస్ నాయకులు అండేకార్ వెంకటేష్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలంలోని పలు గ్రామాల్లో జరిగే అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. శనివారం జరిగే ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త హాజరయ్యి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అండెకర్ అశోక్ వెంకటేష్ డాన్ శీను పులికంటి యాదగిరి గోరటి మహేష్ కానుగుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహానికి పల్లకి ప్రయాణం

చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి, ఆయన చిత్రపటానికి పల్లకి వాహనంలో ఊరేగింపు చేశారు. అనంతరం అంబేద్కర్ వారసుడైన నాస్తికుడు జంతుక నరసింహ, సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

మర్రిగూడ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం మర్రిగూడ మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, ఆయా పార్టీ కార్యాలయాలు, పలు గ్రామాల చౌరస్తాలలో ఘనంగా నిర్వహించారు. పలువురు అంబేద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ బషీర్, సూపరింటెండెంట్ సయ్యద్ యాకూబ్, ఏపీవో వెంకటేశం, ఆయా గ్రామాల సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : స్థానిక ఎంపీడీవో, ఎంపీపీ పల్లె కళ్యాణి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి యాకుబ్ నాయక్, మండల ఇంజనీరింగ్ అధికారి బీ. రమేష్ , ఏపీవో ఎన్ శ్రీనివాస్ ,కార్యాలయ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు. దళిత్ శక్తి ప్రోగ్రాం (డి.ఎస్.పి) చండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా నాయకులు శ్రీను మహారాజ్ హాజరై డా., బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలు సమర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీశైలం, సుమన్ , రాజేష్ , మహేష్, శంకర్, నర్సింహ పాల్గొన్నారు.

గట్టుప్పల్‌లో...

ఎం జి ఎన్ అర్ ఈ జి ఎస్ పనుల వద్దనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్ కుమారి ఇడం రోజా గ్రామ కార్యదర్శి ఎండి షఫీ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించి, జరుగుతున్న పనుల వద్దనే కార్మికులతో కలిసి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలను గ్రామ సర్పంచ్ కుమారి ఇడం రోజా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గారి ఆశయాలను వారు మన కోసం చేసిన త్యాగాలను తెలిపి, ఓటు హక్కు మనందరికీ వచ్చిందంటే అది కేవలం అంబేద్కర్ గారి పుణ్యమే అని గుర్తు చేశారు.కార్మికులందరికీ బిస్కెట్ ప్యాకెట్ పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గట్టుపల అధ్యక్షులు ఇడం కైలాసం, వార్డు సభ్యులు పగిల శంకరయ్య, భీమగాని మల్లేశం, పంచాయతీ కార్యదర్శి ఎండి షఫీ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, సురేష్, మదగని వెంకటేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు


నకిరేకల్

కాంగ్రెస్ ఆధ్వర్యంలో

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా చండూర్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ సాగర్ ఆధ్వర్యంలో చండూరు మండల్, మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున స్థానిక గెస్ట్ హౌస్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పన్నాల లింగయ్య, మంచుకొండ సంజయ్, కలెట్ల మారయ్య, కట్ట అంజయ్య, సోము లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు చండూరు మున్సిపల్ కేంద్రంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కోమటి వీరేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్ గుంటి వెంకటేశం, సీనియర్ నాయకులు మంచుకొండ రామ్మూర్తి, మండల అధ్యక్షుడు కాసాల జనార్దన్ రెడ్డి, జిల్లా నాయకులు కొత్తపాటి సతీష్, , తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : అంబేద్కర్‌ఆశయాల సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని డాక్టర్ బీ.ఆర్ అంబెద్కర్ 132 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పులా మాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీఈసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మెన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, పిఎసిఎస్ చైర్మెన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అందరివాడు అంబేద్కర్ : వేముల

అన్నగారిన వర్గాల సామాజిక ఆర్థిక సాధికారత కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు అంబేద్కర్ అని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. అంబేద్కర్ 132 జయంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ వద్ద గల విగ్రహానికి మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ పూజర్ల శంభయ్య, కట్టంగూర్ మండల యం.పి.పి జెల్లా ముత్తిలింగం, స్థానిక కౌన్సిలర్లు, మండల నాయకులు పాల్గొన్నారు.

కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో..

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లింగాల మల్లీశ్వరి వెంకన్న మాజీ మండల పార్టీ అధ్యక్షులు రాచకొండ లింగయ్య గౌడ్ మాజీ సర్పంచ్ పన్నాల రాఘవరెడ్డి మాజీ జెడ్పిటిసి జటంగి వెంకట నరసయ్య యాదవ్ డిసిసి ప్రధాన కార్యదర్శి యాస కరుణాకర్ రెడ్డి బొప్పని యాదగిరి పాపయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవుల వేణు మహిళా కాంగ్రెస్ నాయకురాలు కొండ అంజమ్మ సురిగి జ్యోతి పాల్గొన్నారు.

దైద రవీందర్ ఆధ్వర్యంలో

అన్నగారిన వర్గాల ప్రజల కోసం మనిషి రూపంలో వచ్చిన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని టిపిసిసి మాజీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ కొనియాడారు. శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ , దైద స్వప్న, నాయకులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ , మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, బొబ్బలి నరసింహారెడ్డి, ఎండి యూసుఫ్ , అబ్దుల్ మజీద్ , యూత్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు దేవిక , దీకొండ ధనమ్మ , తిరుపతమ్మ , చెనగోని రాజశేఖర్ గౌడ్ , వంటేపాక సతీష్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య ఆధ్వర్యంలో

మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గుణ గంటి రాజు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంబాయ్ శ్రీను, కోట పుల్లయ్య, యూసుఫ్, జానీ, మహేందర్ రెడ్డి, బయ్య ముత్తయ్య పాల్గొన్నారు.

వివిధ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో

హంస ఫౌండేషన్ చైర్మన్ చెరుకు లక్ష్మి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో, టిడిపి, బిజెపి పార్టీల ఆధ్వర్యంలో వేరువేరుగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా పూలమాలవేసిన అంబేద్కర్ యూత్. అనంతరం హైదరాబాదులో జరిగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా కెసిఆర్ తిలక్ మేరకు బయలుదేరిన టిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దర్శనం రాంబాబు. ఈ కార్యక్రమంలో మాడుగుల పల్లి గ్రామ శాఖ పుల్లంల ఏడుకొండలు, దాసరి జానయ్య, చెరుకుపల్లి రాజు, దాసరి నాగరాజు, అప్పల మధు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఎంపీడీవో జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పుల్లెంల సైదులు, ఎంపీపీ ముఖ్య సలహాదారుడు పోకల రాజు, ఎంపీటీసీ కత్తి కనకారెడ్డి, సర్పంచ్ గోవిందరెడ్డి, సుధాకర్, మేకల నాగయ్య, ఉప సర్పంచ్ వెంకన్న, మాజీ సర్పంచ్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో, అంబేద్కర్ భవనంలో, శెట్టిపాలెం క్రాస్ రోడ్ సమీపంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన, ఎంపీడీవో అజ్మీరా దేవిక, స్థానిక సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, అంబేద్కర్ అవార్డు గ్రహీత అమరావతి తిరుమలేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ పుట్టల శ్రీనివాస్, కొమ్ము వెంకన్న, జడ రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో మహా పడిపూజ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ హిల్ కాలనీ అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి జన్మదినోత్సవాన్ని పుష్కరించుకొని శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు.ఈ పూజాకార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు చిన్ని,రమణ,వాసు నూతన కమిటీ అధ్యక్షులు కొమ్ము రాందాస్,ఉపాధ్యక్షులు పిట్టంపల్లి హరికృష్ణ,కార్యదర్శి నాగార్జున,కోశాధికారి వినోద్,ప్రచార కమిటీ సభ్యులు ప్రకాష్,కమిస్నర్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణరమేష్ జి,బిఅరెస్ నాయకులు మోహన్ నాయక్,ఆదాసు విక్రమ్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మాడుగులపల్లి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మెన్ జేరిపోతుల రాములు గౌడ్ మండల పరిధిలోని కుక్కడం, గంధ్రవానిగూడెం గ్రామాలలో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. రైతులను రారాజు చేయడమే కేసీఆర్ లక్ష్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రవీందర్రావు, శేఖర్, విహాన్, రమేష్, సర్పంచ్ చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బట్టు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు బయలుదేరిన నాయకులు

నవతెలంగాణ-దేవరకొండ



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు దేవరకొండ నియోజకవర్గం నుండి 300 మందితో కూడిన దళిత సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, వెళ్లిన వాహనాలను శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు.

కచారి వేడుకలో హరిశంకర్ గౌడ్

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసి నగరం లోని కచారి లో శుక్రవారం సుధగాని ఫౌండేషన్ చైర్మెన్ ఢ్రీ సుధా గాని హరిశంకర్ గౌడ్ పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని , మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుధ గాని ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

గీత కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడు మృతిచెందిన సంఘటన గురువారం సాయంత్రం భువనగిరి మండలం ముస్త్యాల పల్లి గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఈరగాని శ్యామ్ గౌడ్ వృత్తిలో భాగంగా గురువారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో కాలుజారి తాటి చెట్టు పై నుండి కింద పడి రెండు చేతులకు తలకు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భువనగిరి కి తీసుకు వెళ్లడం అక్కడి డాక్టర్లు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకువెళ్లలని సూచించగా, హైదరాబాద్‌కు తీసుకు వెళుతున్న సందర్భంలో మార్గమధ్యలో మృతి చెందాడు. మృతునికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. గీతకార్మికుని కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు అధికారులను కోరారు. శుక్రవారం ముస్తాలపల్లి గ్రామానికి వెళ్లి మృతి చెందిన గీత కార్మికుడు శ్యామ్ గౌడ్ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాండాల మైసయ్య, ఉపాధ్యక్షులు గడ్డమీది సోములు, సహాయ కార్యదర్శులు అశోక్, రంగా కొండల్, సొసైటీ అధ్యక్షులు అంజయ్య పాల్గొన్నారు.

మహా పడిపూజ

నవతెలంగాణ -ఆలేరుటౌన్



హరిహరపుత్ర అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా ఆలేరులో హరిహర పుత్ర అయ్యప్ప స్వామి టెంపుల్ నిర్మాణం సందర్భాన్ని పురస్కరించుకొని స్థలం వద్ద మహా పడిపూజ సరాబు లక్ష్మణ్, మోరిగాడు వెంకటేష్, మంగళంపల్లి నాగరాజు , దూడల యాదగిరి , శివ , పవన్ , పంతులు ఆధ్వర్యంలో మహా పడిపూజ, 18 మెట్ల జ్యోతి ప్రజ్వలన భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, నార్మాక్స్ మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి హాజరై పూజలలో పాల్గొన్నారు.ముటకొండూరు జెడ్పిటిసి చాడ వెంకట రెడ్డి, పడిగల రాజేశ్వర్ , పల్లె ఉప్పలయ్య, మాల్ రెడ్డి సామిరెడ్డి, ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ, గ్రంధాలయాల డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, పాషికాంటి శ్రీనివాసు, రాజేశ్వర్ సెట్,వార్డు కౌన్సిలర్ బేతి రాములు, బందల విష్ణుమూర్తి,పత్తి వెంకటేష్ ,దయ్యాల సంపత్, ద్వారపు రమణ, శంకర్, బండా శ్రీనివాసు, సీసా ప్రవీణ్, శివ,రామకృష్ణ,హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ కార్యకర్తలు

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

మండలంలోని ధర్మాజిగూడెం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి, బీజేపీ కార్యకర్తలు టిపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో దామెర క్యాంప్ ఆఫీస్ వద్ద శుక్రవారం



కాంగ్రెస్ లో చేరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, మండల్ నాయకులు బత్తుల శ్రీహరి,కొంతం భాస్కర్ రెడ్డి, చీరిక అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

మండల కేంద్రంలో శుక్రవారం పోచమ్మ గుడి ఆవరణలో అంబేద్కర్ 132వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని మాల కుల సంఘం భవనంలో ఆవరణలో , రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శివ సాయి మాల సంఘం సభ్యులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి గుర్తింపు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డు రమేష్,కొప్పు.ఉమేష్, మద్దెల తిరుపతి, అల్లమాలు . వెంకటస్వామి, బల్లిక.రాజు, మద్దెల.తిరుమల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ -బీబీనగర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఉన్నా అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ కుల సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యెర్కల సుధాకర్ గౌడ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించారు. అలాగే తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అశోక్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండలంలోని కొండమడుగు, రాఘవాపురం, వెంకిర్యాల, గూడూరు, బ్రాహ్మణపల్లి, బట్టుగూడం, వివిధ గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోళి ప్రణీత పింగళ్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారు శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, బీబీనగర్ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి, ఉపసర్పంచ్ ఎండి దస్తగిరి, కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, నాయకులు నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ ఎం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయలలో, గ్రామపంచాయతీ కార్యాలయంలో, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలంగౌడ్ గ్రామపంచాయతీకార్యాలయంలో సర్పంచ్ జన్నాయికోడెనగేష్ కాంగ్రెస్ పార్టీకార్యాలయం లో పార్టీ మండల అధ్యక్షులుయాసలక్ష్మారెడ్డి , బీజేపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి నేతాజీ యోజన మండలి కార్యాలయంలో అధ్యక్షులు ప్రతికంఠం శంతన్ రాజు శివాజీ యూత్



రామన్నపేట

కార్యాలయంలో అధ్యక్షులు కోరే మల్లేష్ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎం ఎస్ పి జిల్లా కోఆర్డినేటర్ నల్ల చంద్ర స్వామి టీఎస్ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ పోతిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ మొరిపిరాల గ్రామంలో సర్పంచ్ సామ తిరుమల్ రెడ్డి సింగారం గ్రామంలో సర్పంచ్ జామ యాదయ్యలుపూలమాలువేసిఘనంగా నివాళు లర్పించారు. ఎం ఎస్ పి, ఎంఆర్పిఎస్ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటంతో మండల కేంద్రంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి ఎంపీటీసీ యాస కవిత రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి , బీజేపీ రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య , సీపీఐ జిల్లా నాయకులు ఉప్పల ముత్యాలు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

.**ఆలేరురూరల్ :** హైదరాబాదులో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణకు మండల ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి ఆలేరు పలువురు నాయకులు బస్సు ద్వారా శుక్రవారం బయలుదేరారు .వెళ్లిన వారిలో మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నాగరాజు, మాజీ ఎంపీపీ అనసూర్య ,నాయకులు కందుల రామన్ ,కంతి మహేందర్, విజయ్ కుమార్ ,భానుచందర్, జంగా స్వామి ,కళ్లెపు శ్రవణ్ ,కందుల శంకర్, బాకీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : మండలంలోని కొలనుపాక, శ్రీనివాసపురం, టంగుటూరు ,పటేల్ గూడెం, కంది గడ్డ తండా, సారాజిపేట, కొల్లూరు ,మంతపురి గ్రామాలలో శుక్రవారం సీపీఐ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆ పార్టీ సీనియర్ నాయకులు ఐలి సత్తయ్య హాజరై మాట్లాడుతూ బీజేపీ మతోన్మాదం ఆర్ఎస్ఎస్ నేపథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్నా అరాచకాలను తిప్పి కొట్టడానికి కమ్యూనిస్టులు



భూదాన్‌పోచంపల్లి

పోరాటాలు నడపడానికి ప్రచారం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, సీనియర్ నాయకులు వెంకటేష్, తెడ్డు ఆంజనేయులు, శ్రీనివాసరాజు, లింగం ,పూలమ్మ ,ప్రవీణ్ ,రవి, నరసయ్య, రాములు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పురపాలక కేంద్రంలో ఆయా గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీ , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తడాకా వెంకటేశం.పూలమాలవేసి ఘనంగానివాళు లర్పించారు. పిల్లాయిపల్లి గ్రామ సర్పంచ్ అందెలహరీష్ జూబ్లక్పల్లి గ్రామ సర్పంచ్ చిన్న లచ్చి లింగస్వామి , డీవైఎఫ్ఐ జగన్ అంబేద్కర్.చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డివైఎఫ్ఐ హాస్టల్ విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పగిల లింగారెడ్డి ప్రసాదం విష్ణు , సీఐటీయూమండల కన్వీనర్ మంచాల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట రామచంద్ర రెడ్డిజడ్పిటిసి కోట పుష్పలత వైస్ ఎంపీపీ పాక మరి నరసింహారెడ్డి నల్ల లక్ష్మణ్.. మున్సిపల్ కమీషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి , వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి కౌన్సిలర్లు కొంగరి కృష్ణ , పెద్దల చక్రపాణి , దేవరాయ కుమార్ , కో ఆప్షన్ సభ్యులు జల్ది నర్సింహ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రామన్నపేట : భారత దేశానికి దిశా నిర్ధేశం చూపిన మహోన్నతవ్యక్తి భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ అని జ్ఞుష సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, అంబేద్కర్ వాది, మోటివేషన్ స్పికర్ బి. ధనుంజయ్ రావు, కవి, రచయిత, అనాలసిస్ట్ ఏబూషి నర్సింహా అన్నారు. అంబేద్కర్ ఉత్సవ కమిటి ఆద్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సభ వైస్ ఎంపీపీనాగటి ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు. అంతకుముందు స్థానిక మల్లికార్జున రైస్ మిల్ నుండి వందలాది మంది యువకులు నీలి జెండాలతో, జై భీం నినాదాలు చేస్తూ భారీ ర్యాలి నిర్వహించి, సంజీవయ్య నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సభలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి కన్వీనర్ నాగటి ఉపేందర్, కో కన్వీనర్ సుక్క శ్రవణ్, స్థానిక సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, నాయకులు కక్కిరేణి విజయ్, నోముల అశోక్, ఎటెల్లి శ్రీనివాస్, యాదాసు యాదయ్య, సాల్వేర్ అశోక్, కొమ్ము శేఖర్, నకిరేకంటి నర్సింహ్మా, మేడి రాజు, గాదే నరేందర్, బొడ్డుపల్లి వెంకటేశం, ఏలూరి రవి, గాదె శోభారాణి, నకిరేకంటి రవీందర్, వేముల సైదులు, నోముల శిష్ణ, నోముల చిరంజీవి, కందుల హనుమంతు, ఎర్రోళ్ల నరసింహ, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూర్ : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనిపూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య , పీఏసీఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు , మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్ , స్థానిక సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య, ఎంపీటీసీ పెండ్యాల భారతమ్మ, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ శ్రీకాంత్ రాజ్ , ధర్మారం గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మెన్ మందుల సామెల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పులాపల్లి జనార్ధన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్, పట్టణ అధ్యక్షులు సోమిరెడ్డి , గూడెపు పాండు, బీజేపీ మండల మండల అధ్యక్షులు



ఆలేరురూరల్

కడియం సోమన్న , ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి నర్సిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు తుంగతుర్తి నియోజకవర్గం అద్యక్షులు ఎలిజాల ప్రవీణ్ అధ్యక్షతన మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండలం అద్యక్షులు పి. కిరణ్ , అడ్డగూడూర్ మండల నాయకులు నీలం ఉమేష్ , కురుమిళ్ళ రాజు, ఎలిజలా అరుణ్ ,పెరుమళ్ళ నిఖిల్, బోడ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

వలిగొండ : మండల కేంద్రంలో సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలోశుక్రవారం బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించి అంబేద్కర్ కు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించినారు తదనంతరం స్థానిక గెస్ట్ హౌస్ దగ్గర జయంతి ఉత్సవాల సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోళ్ల లలిత ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ప్రభాకర్ పాల్గొనగా వివిధ ప్రజా సంఘాల నాయకులు సాయిని యాదగిరి దుబ్బ దానయ్య పెరుమండ్ల యాదగిరి అధ్యక్షత వహించగా సిర్పంగి స్వామి రాపోలు పవన్ కుమార్ గంగారం రమేష్ పల్లెర్ల రామచంద్రు సుక్క శ్రీకాంత్ ఎర్ర రాకేష్ దుబ్బ లింగం ఎర్ర మహేష్ సలిగంజి బిక్షపతి కందుల అంజయ్య చిలుకూరి సత్తిరెడ్డి కుసంగి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు .

వలిగొండరూరల్ : మండల పరిధిలోని



వలిగొండరూరల్

టేకులసోమారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను చేగురి మల్లేశం యువసేన, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి ,సర్పంచ్ చేగురి బిక్షపతి, పడమటి జగన్ మోహన్ రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, కసభ శ్రీనివాసరావు, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, రేకల రాందాస్ గౌడ్, ఉప సర్పంచ్ అజీ మలన్ బాబా పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండలంలోని కదిరేణి గూడెం గ్రామపంచాయతీ లో అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్ వేముల పాండు ,గ్రామ కార్యదర్శి ,వార్డు మెంబర్స్ వేముల విట్టల్,రాంపల్లి కృష్ణకుమార్ ,పన్నాల పుష్పమ్మ ,కోమటిరెడ్డి బుచ్చమ్మ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ నెంబర్ వేముల యాదగిరి పాశం స్వామి ,పైళ్ల సునీత తదితరులు పాల్గొన్నారు. ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆడెపు విజయస్వామి , ఆత్మకూరు పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంధ మల్ల జహంగీర్ ,చాడ శశిధర్ రెడ్డి , అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు ఆడెపు శ్రీనివాస్, బీఎస్పీ నాయకుడు గంధమల లింగస్వామి పాల్గొన్నారు. మండల కేంద్రంలో గ్రామసర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ కొల్లూరి మల్లేష్ మిత్ర పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.అమ్మనబోలు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్మద,ఉప్పసర్పంచ్ క్యాసగాళ్ల నరేందర్,ఎంపీటీసీ పొలేపల్లి జ్యోతిలక్ష్మీ స్వామి,సింగిల్ విండో డైరెక్టర్ బిస కృష్ణంరాజు,బబ్బురి సత్యనారాయణ పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-చండూరు

గట్టుప్పల మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు, ఖమ్మం రాములు, కర్నాటి వెంకటేశం,మోద్దు గాలయ్య, వడ్డేపల్లి లక్ష్మయ్య, దుబ్బాక యాదయ్య, ఖమ్మం యాదయ్య, ఖమ్మం రమేష్, సైదులు, వెంకన్న, దళిత, బహుజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మర్రిగూడ

మర్రిగూడ : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలో శుక్రవారం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మైల సత్తయ్య, ఊరు పక్క వెంకటయ్య, ఆటో యూనియన్ నాయకులు ఊరికి పక్క ముత్తయ్య, దళిత శక్తి ప్రోగ్రాం గ్రామ శాఖ అధ్యక్షులు లపంగి చంద్రయ్య, సుధాకర్, మైల రవి, వడ్డే నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను దామచర్లలో సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వినోద్, సీఐటీయూ మండల కార్యదర్శి దయానంద్, గోపి, రవి, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో...

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను దామరచర్ల తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జీ. గణేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమూర్తి, ఎంపీఓ మోసిన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత స్వర్గీయ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. కేతేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి మారయ్య, ఏళ్ల అశోక్‌రెడ్డి, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

కేతేపల్లిలో మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య గారి ఆదేశాలతో భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు కేతేపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి యూసఫ్ జానీ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్ రెడ్డి డిసిసి సెక్రటరీ కోట పుల్లయ్య ఎస్సీ సెల్ జిల్లా నాయకులు డాక్టర్ రాములు మండల ఎస్సీ సెల్ నాయకులు మట్టే ఆందోళన గ్రామ శాఖ అధ్యక్షులు భయ్యా ముత్తయ్య , ఎల్లయ్య వెంకన్న నరేష్ ఎం డి యూసుఫ్ జానీ పాల్గొన్నారు.

కొండ కింది గూడెంలో...

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆదిమల్ల సుధీర్, పెరిక మల్లయ్య, అల్లి లింగయ్య, అల్లి ప్రభాకర్, పాల్వాయి వెంకటేశ్వర్లు, అల్లి వెంకన్న, వంగూరి వెంకన్న, ఆదిమల్ల సుమన్, బెజవాడ సతీష్, అల్లి అంజన్ యాదవ్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నల్లగొండకలెక్టరేట్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను నల్లగొండ జిల్లా కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా


నల్లగొండకలెక్టరేట్

నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నల్లగొండ నియోజకవర్గం కోఆర్డినేటర్ ఎల్వి. యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం చిట్యాల పట్టణ కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్కే.షరీఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ మండల కార్యదర్శి ఎండి .అక్బర్ హాజరై చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నకరేకల్ నియోజకవర్గ కార్యదర్శి దుబ్బ విఘ్నేశ్వర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, మేకల బిక్షం దేశగాని బాలరాజు, బాల్‌రెడ్డి రావుల చిన్న వెంకన్న కేదారి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్లపు బుధ్ధుడు ఆధ్వర్యంలో...

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు పల్లపు బుధ్ధుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఉయ్యాల లింగస్వామిగౌడ్, కోరబోయిన లింగస్వామి, పాకాల సత్యనారాయణ, రూపని నరసింహ, సిద్ధ గాని అశోక్, వెంకన్న, నరసింహ, లింగయ్య, బోడిగ ప్రసాద్, పొలిమేర రవికుమార్, మహేష్, సూరి, అర్జున్, పవన్, మల్లేష్, సాయి, శేఖర్, ఎల్లేష్ తదితరులు యువకులు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : నల్లగొండ ఇండియా రెడ్ క్రాస్ భవన్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెడ్ క్రాస్ చైర్మెన్ గోలి అమరేందర్ రెడ్డి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంసీ మెంబర్ ఈశ్వరయ్య జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జేఆర్‌సీ కోఆర్డినేటర్ మందడి నర్సిరెడ్డి, ఎంసీ మెంబర్స్ సరస్వతి దశరథ, యూత్ వాలంటీర్ అంజయ్య, రెడ్ క్రాస్ సిబ్బంది సద్దాం, కాంతమ్మ, శ్రీనివాస్, హజ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పానగల్‌లో...

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం పానగల్‌లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి రవి, వేముల హరి, ఇటికాల నవీన్, ఇరుగు గణేష్, కత్తుల వెంకన్న, భూపాల్, సంతు, నాగరాజు, వెంకట్ ,శంకర్, లింగస్వామి శంకర్, పులి శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్ పల్లి

వాడవాడలా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను పురస్కరించుకొని నార్కట్ పల్లి మండలం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడంలో నల్లగొండ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

నార్కట్ పల్లిలో...

ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్132 వ జయంతి సందర్భంగా నార్కట్ పల్లి మండలం ప్రజా పరిషత్ , తహసిల్దార్ కార్యాలయంలో. ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సైదులు ఎంపీడీవో యాదయ్య వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

నార్కెట్ పల్లి లో బస్ డిపో వద్ద డాక్టర్ బాబాసాహెబ్ 132వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ఎంపీపీ సుధీర్ రెడ్డి నరేందర్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి చిరుమర్తి యాదయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి ఎంపిటిసి దుబ్బాక శ్రీధర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఐతరాజు యాదయ్య, సీపీఐ(ఎం) నాయకులు కొప్పు శ్రవణ్, టిడిపి నాయకులు చెన్నారపు సత్తయ్య, బిజెపి నాయకులు ముంతా నరసింహ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండె రవి చింతా లక్ష్మణ్, చిరుమర్తి సైదులు, చింతా రాజు ఉప సర్పంచ్ సిరిపంగి స్వామి, మంద ఎల్లయ్య, తదితరలు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆధ్వర్యంలో

శుక్రవారం నార్కట్ పల్లి బస్టాండ్ లో డా.బి.ఆర్. అంబెడ్కర్ గారి 132 వ జయంతి వేడుకలను ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ డిపో కమిటీ తరపున ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నార్కట్ పల్లి డిపో మేనేజర్ ఎం. వెంకటమ్మ పాల్గొని అంబెడ్కర్ చిత్ర పటానికి పూల మాల అలంకరణ గావించి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ డిపో కమిటీ నాయకులు యన్. రాములు అధ్యక్షత వహించారు, కార్యదర్శి వి అనిల్ స్వాగతోపన్యాసం చేసారు. ఈ కార్యక్రంలో ఎస్సీ ఎస్టీ స్టేట్ కమిటీ నాయకులు పి యాదయ్య , గ్యారేజ్ ఇంచార్జ్ ఎం డీ. యాసిన్ అలీ డి సి కే. శ్రీనివాసులు , ఏ డి సి సి హెచ్ ఎం చారి సుధాకర్, సంతోష్, గోపాల్, సత్తయ్య, జహంగీర్ అలీ, సుజాత, సమత తదితరులు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లి

బీఎస్పీ ఆధ్వర్యంలో

బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను పురస్కరించుకొని నార్కట్ పల్లి మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడం లో బిఎస్పి ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. అదే విధంగా సెక్టార్ కమిటీ ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించరు. ముఖ్య అతిథిగా బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి పాల్గొని, జెండా ఆవిష్కరణ చేసి, బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్ మండల కార్యదర్శి,మేడి వాసుదేవ్, మండల కోశాధికారి పాల మహేష్,మేడి అశోక్,కత్తుల దాసు,మేడి రామలింగయ్య,మేడి గణేష్,దండు ప్రసాద్,నారపాక రాజు,సిరిపంగి దిలీప్,వడేపల్లి రాంబాబు,వడేపల్లి రవి,బుర్రి బాలస్వామి,మేడి హరికృష్ణ,నాగిళ్ళ సురేష్,కత్తుల విజయ్,వినోద్,చింటూ బిఎస్పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ అంబేద్కర్ అందరివాడు

నవతెలంగాణ- చింతాపల్లి

బీఆర్ అంబేద్కర్ అందరివాడని బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం చాకలిశేరిపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం ఆయన 50,000 రూపాయిలు కమిటి సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోళ్లగోని మల్లమ్మ జనగయ్య,ఉపసర్పంచ్ ఉడుతల శ్రీను, నక్కనమోని పరమేష్, వార్డు సభ్యులు మాచర్ల శ్రీశైలం, గ్రామ శాఖ ఆకుల శ్రీను,బోళ్లగోని మల్లయ్య,పగడల యాదయ్య, పగడాల రమేష్,పగడాల జంగయ్య,పగడాల సైదులు, పగడాల సతీష్,పగడాల కృష్ణయ్య,పగడాల రామకృష్ణ,పగడాల వెంకటేష్, మద్దెల కొండల్, తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన తిరుమణి లక్ష్మమ్మ మరణించారు. శుక్రవారం విషయం తెలుసుకున్న నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదోడ్ల రవిందర్ రెడ్డి, ఏడుదోడ్ల ప్రభాకర్‌రెడ్డి లక్ష్మమ్మ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అంత్యక్రియల నిమిత్తం లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ బెక్కం రమేష్, ఉప సర్పంచ్ ఆవుల వెంకటయ్య, వార్డ్ మెంబర్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ విద్యార్థులను అభినందించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-చండూర్

తెలంగాణ రాష్ట్ర డ్రాప్ రో-బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున బంగారు పతకం సాధించిన రుక్సర్ ఉన్నిసాను, రజత పతకం సాధించిన మహ్మద్ సైఫ్‌లను క్రీడాశాఖామంత్రి శ్రీనివాస్ గౌడ్, పర్యాటక, సాంస్కృతిక, క్రీడల ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా హైదరాబాదులోని వారి కార్యాలయంలో విద్యార్థులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తరపున ఆడి, జాతీయస్థాయిలో మొదటి స్థానం సాధించి, తెలంగాణ రాష్ట్రంనకు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని అభినందిస్తూ ఈ క్రీడను రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో కళాశాలల్లో విద్యార్థులకు శిక్షణను



ఇచ్చి భవిష్యత్తులో అనేకమంది డ్రాప్ రో- బాల్ క్రీడాకారులను తయారు చేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో గాంధీజీ విద్యాసంస్థలు నడుపుతూ, మంచి క్రీడాకారులను తయారు చేస్తున్న యాజమాన్యంతో పాటు కోచ్, డ్రాప్ రో - బాల్ అసోసియేషన్ కార్యదర్శి మహమ్మద్ రహమత్‌ను అభినందించారు. ఈ సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ రుక్సర్ ఉన్నిసా ఉత్తర్ఖాండ్, రాజస్థాన్, హర్యానా రాష్ట్రాలతో తలపడి అన్ని రాష్ట్రాలను ఓడించి మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించిందని తెలిపారు. మహమ్మద్ సైఫ్ మహారాష్ట్ర, రాజస్థాన్ జట్లతో తలపడి సెమిఫైనల్లో హిమాచల్ ప్రదేశ్ చేతిలో ఓడి మూడో స్థానంలో నిలిచి, రజత పతకం సాధించాడని తెలిపారు.



ఫొటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - రాజాపేట

రాజపేట మండల ఫొటోగ్రాఫర్ , వీడియోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యుడైన కుందారపు స్వామి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం మండల అసోసియేషన్ సభ్యులందరు కలిసి కుందారపు స్వామి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం , 50కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవఅధ్యక్షులు పెంట రామకృష్ణ, అధ్యక్షులు బీర్రు శ్రీనివాసు, ప్రధానకార్యదర్శి పదీరు పాండు, చాట్లపల్లి సిద్దు, బీర్రు సురేష్, బుడిద నరేష్, బేతి రవి, కటకం శ్రీనివాస్ కుడికాల నవీన్, బొమ్మ వెంకటేష్, బింగి శివ తదితరులు పాల్గొన్నారు.

వలస కార్మికుని కుటుంబానికి అండగా నిలిచిన నాయకులు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

అస్సాం రాష్ట్రానికి చెందిన వలస కార్మికుడు ఆశ్ర అలీ తుక్కాపురం రోడ్డులో గల డంపింగ్ యార్డ్ భార్య, ఇద్దరు పిల్లలతో కుటుంబంలో కలిసి నివాసం ఉంటున్నాడు. కాగా గురువారం తన కూతుర్లు డంపింగ్ యార్డ్ లో ఆడుకుంటుండగా ట్రాక్టర్ ట్రాలీ గోడను ఢీకొట్టగా, గోడ కూలి అక్కడే ఆడుకుంటున్న పెద్ద అమ్మాయిపై పడడంతో అఫ్సాన అహ్మద్ (9) అక్కడికక్కడే చనిపోగా, చిన్న కూతురు మహేనురు కు తీవ్ర గాయాలయ్యాయి. కాగా ఆమెను చూసిన నిమిషం భువనగిరి ఏరియా తరలించారు. విషయం తెలుసుకున్న హ్యూమన్ రైట్స్ రాష్ట్ర పి ఆర్ ఓ ఇస్రాత్ జహాన్, వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు ఎండి అతహర్, నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇంతియాజ్, ఇస్తియాక్ అహ్మదులు బాధిత కుటుంబానికి అండగా ఉండి, ముస్లిం సంప్రదాయం ప్రకారం భువనగిరి ఈద్గాలో అంత్యక్రియలు నిర్వహించారు. కాగా బాధిత కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసేలా కమిషనర్ తో మాట్లాడారు. కాంట్రాక్టర్ తో మాట్లాడి ఐదు లక్షల రూపాయలు ఇవ్వమని ఒప్పించారు. తక్షణ సహకారంగా లక్ష రూపాయలు అందజేసినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన వారిని పలువురు అభినందించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామానికి చెందిన చాపల రవి గురువారం ఆర్థిక ఇబ్బందుల కారణంగా పురుగుల మందు తాగి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకటయ్య పదివేల రూపాయలు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి చలమల్ల కృష్ణారెడ్డి వావిళ్ళ దేవదాస్ ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 20 వేల రూపాయలు, సీపీఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షంరెడ్డి ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని రవి కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాపల మల్లయ్య, వావిళ్ళ పరమేష్, బోడ అంజయ్య, ఏర్పుల అంజయ్య, మేతరి యాదయ్య, ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం,పగిళ్ల యాదయ్య, బుర్కల లక్ష్మయ్య, దామెర యాదయ్య, కాటగోని నరేష్, నందికొండ లింగారెడ్డి, నూనె నరసింహ, పగిళ్ల యాదయ్య, కాటగోని కృష్ణయ్య మానుపాటి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-వేములపల్లి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములు గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఏ సి ఎస్ సబ్ రిజిస్టర్ రాంబాయి, వైస్ ఎంపీపీ పాదురి గోవర్ధన, స్థానిక సర్పంచి చిర్ర మల్లయ్య యాదవ్, ఎంపీటీసీ చల్లబట్ల చైతన్య, వైస్ చైర్మన్ పద్మా వెంకటయ్య, డైరెక్టర్లు జడ రాములు యాదవ్, బట్టు మాధవరెడ్డి, సీఈవో రవీందర్రావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తీరును నిరసిస్తూ సర్పంచ్ రాస్తారోకో!

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

బీసీ సామాజిక వర్గం ప్రజా ప్రతినిధుల పట్ల మునుగోడు నియోజక వర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ శుక్రవారం నారాయణపురం గ్రామ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి అంబేద్కర్ విగ్రహం వద్ద తన అనుచరులతో కలిసి రాస్తారోకో చేపట్టారు. ఎమ్మెల్యే వక్ర బుద్ధి మార్చాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.హైదరాబాదులో నిర్వహించే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ,జయంతి ఉత్సవాలకు ఆహ్వాన జాబితాలో బహుజన ప్రజాప్రతినిధులను చేర్చకపోవడం దారుణమన్నారు.మండలం నుండి 50 మందిని తరలించేందుకు జాబితా తయారు చేసిన ఎమ్మెల్యే,అధికారులు మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ పేరు చేర్చకుండా అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, రామాలయ చైర్మన్ వడ్డేపల్లి రాములు,ఎండి రహీం షరీఫ్,మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ,ఉప్పల శీను,ఉప్పల రాజయ్య, వీడం సాయి



కుమార్,డాక్టర్ లింగస్వామి, సికిల మెట్ల ప్రభాకర్,అక్కినపల్లి వీరయ్య, కల్లెట్ల నర్సింగ్ సాగర్,ఏలే భాస్కర్, చిలువే రు రమేష్,చిలువేరు అంజయ్య తదితరులుపాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించండి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో శుక్రవారం బిజెపి కో హటావో,దేష్ కి బచావో ఇంటింటికీ సీనీఐ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సిపిఐ జాతాను జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని తిరగరాయాలని కుట్రలు చేస్తుందన్నారు. బస్వాపురం గ్రామంలో ప్రారంభమైన ప్రచార జాత ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి, వడాయిగూడెం, జమ్మాపురం, కూనూరు, చీమల కొండూరు,ముష్ట్యాల పల్లి,వీరవెల్లి,బండ సోమవారం, చందుపట్ల, కేసారం, బాలంపల్లి, రామచంద్రపురం,రామకృష్ణాపురం,పెంచికల్ పహాడ్ గ్రామాలలో ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ముదిగొండ రాములు, తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వస్తూపుల అభిలాష్, బువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, మండల కార్యవర్గ సభ్యులు ఉడత రాఘవులు, మరిపెల్లి రాములు, చిక్క బిక్షపతి, చొప్పరి సత్తయ్య, పాముల రమేష్, మేడబోయిన ప్రవీణ్, బొట్ల ఎల్లస్వామి, వర్రే సాయిలు, ముసునూరి వెంకటేశం లు పాల్గొన్నారు.

వలిగొండ రూరల్ : మండల పరిధిలోని గోకారం, బొల్లెపల్లి, టేకుల సోమారం గ్రామాలలో సిపిఐ చేపట్టిన బిజెపి కో హఠావ్ దేశ్ కి బచావో, ఇంటింటికిసీపీఐ అనే కార్యక్రమంలో భాగంగా మండల నాయకులు బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ విధానాల వలన దేశంలో వివిధ రంగాల్లో జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె పాక యాదయ్య, ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, సుద్దాల సాయికుమార్, బొడిగ సుదర్శన్ నార్కట్ పల్లి మత్స్యగిరి, సత్యనారాయణ, యాదయ్య, బలిగే మొగిలయ్య, తాల్క యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్ : ఆర్ఎస్ఎస్ బీజేపీ సృష్టిస్తున్న అరాచకాలను దేశవ్యాప్తంగా ప్రజలు తిప్పి కొట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రజలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం నరేంద్ర మోడీ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఆలేరు పట్టణం పట్టణ పరిధి బహదూర్ పేటలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, సీనియర్ నాయకుడు ఆయిల్ సత్తయ్య ఇంటింటి యాత్ర ప్రారంభించారు. సీనియర్ నాయకులు ఆ పార్టీ ఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, ఆంజనేయులు, చౌడబోయిన పరశురాములు, గుట్టిపావుల శ్రీనివాసరాజు, మాటూరి జానమ్మ, దూడల లింగం, కోలాట బృందం ఆలేటి పూవులమ్మ ,పేరు పైలయ్య ,ప్రవీణు కొండబోయిన రవి, ఉప్పు రామ్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి వేడుకల్లో ప్రోటోకాల్ వివాదం

ఎస్పీ పని తీరుపై ఎమ్మెల్యే కంచర్ల అభ్యంతరం

పూలమాల వేసేందుకు నిరాకరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ప్రభుత్వం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132 జయంతి వేడుకల్లో ప్రోటోకాల్ వివాదం చోటు చేసుకుంది. ఉదయం 8:30 కు నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ముందుగానే వచ్చిన నల్లగొండ ఎస్పీ కే.అపూర్వరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడికి వచ్చిన నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తాను రాకముందుకే అంబేద్కర్ విగ్రహానికి పూలమాల ఎలా వేస్తారు.. మీకు ప్రోటోకాల్ తెలవదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎస్పీ అపూర్వరావుపై అధికారుల ముందే మండిపడ్డారు. నేను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వెయ్యను అని నిరాకరించడంతో ఇదే సమయానికి అక్కడికి వచ్చిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, దళిత సంఘాల కమిటీ సభ్యులు ఎమ్మెల్యే భూపాల్ రెడ్డికి సరిది చెప్పడంతో వివాదం సర్దుమనిగింది. అనంతరం ఎమ్మెల్యే తన అనుచరులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించి హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణం అయ్యాడు.

అంబేద్కర్ ఆలోచన విధానాలు దేశానికి శ్రేష్కారం



- **రూ.1.60 కోట్లతో నిర్మించిన అంబేద్కర్ భవనం ప్రారంభం**

నవతెలంగాణ-దేవరకొండ

అంబేద్కర్ ఆలోచన విధానాలు దేశానికి శ్రేయస్కారం అని భావించడం వల్లే తెలంగాణ ప్రభుత్వం ఆ మహనీయుడికి 125 అడుగుల ఎత్తైన విగ్రహం ఏర్పాటు చేసిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలో రూ1.60 కోట్లతో నిర్మించిన అంబేద్కర్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అంతకుముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బంధు పథకంతో దళితులు ఆర్థిక అభివృద్ధి సాధించి తద్వారా సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ గోపిరామ్, ఏఎస్ డబ్ల్యూఓ వెంకటకృష్ణ, మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, వైస్ చైర్మెన్ మహమ్మద్ రహత్ అలీ, ఎంపీపీలు నల్లగాసు జాను యాదవ్, మాధవరం సునీత జనార్దన్ రావు, జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, నాయకులు సిరందాసు కృష్ణయ్య హనుమంతు వెంకటేష్ గౌడ్, పున్న వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) నాయకులు కంబాలపల్లి ఆనందు, కౌన్సిలర్లు చిత్రం శ్రావణి ప్రదీప్, జయప్రకాష్ నారాయణ, మహమ్మద్ రైస్, వర్త్య దేవేందర్, చిత్రం ఏసోబు, అశోక్, ఇలియాస్, వేముల రాజు, గోవర్ధన్ ,విజయ్, అంకూరు దేవయ్య కంబాలపల్లి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



రసాభాసగా గ్రామసభ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శుక్రవారం గ్రామసభ గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు 11 మంది వార్డు సభ్యులు గైర్హాజరు కాగా ముగ్గురు వార్డు సభ్యులు మాత్రమే హాజరయ్యారు. ప్రజలు సభలో గ్రామంలో గల సమస్యలపై ప్రశ్నించి పాలకవర్గంపై మండిపడ్డారు. సర్పంచ్ స్పందన సరిగ్గా లేకపోవడంతో రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓ వార్డు సభ్యుడు కొంత మంది తాగి వాట్సాప్ గ్రూపులలో మెసేజ్‌లు పెడతారనడంతో ప్రజలు వార్డు సభ్యుని పై మండిపడ్డారు. గ్రామసభ మొత్తం గందరగోళం మధ్య నడిచింది. అక్రమ వెంచర్లు, డబ్బుల వసూలు, డ్రైనేజీ, నీటి సమస్య, రోడ్ల నిర్మాణం, గ్రామ పంచాయతీ నిధుల లెక్కల పై సిపిఎం పార్టీ సభ్యులు, గ్రామ ప్రజలు నిలదీయడంతో పాలకవర్గం సమాధానం చెప్పలేకపోయిందని సీపీఐ(ఎం)సభ్యులు తెలిపారు. వెంటనే ప్రజా సమస్యలను పరిష్కరించాలని గ్రామ ప్రజల తరఫున సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది.

కార్యకర్తలు అధైర్య పడొద్దు

నవతెలంగాణ-చింతపల్లి

కార్యకర్తలు ఎవరు ఆ ధైర్య పడద్దని కాంగ్రెస్ నాయకులు కేతావత్ భీల్య నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన చింతపల్లి మండలంలోని గ్రామాల్లో పర్యటించి కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

అంబేద్కర్132 జయంతి, విగ్రహ భూమి పూజ

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్లో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132 వ జయంతి, నూతన విగ్రహ భూమి పూజ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాహసీల్దార్ ఇస్లావత్ పాండు నాయక్ ,ఎస్ఐ పెద్దపంగ బాబు, ఎంపీపీ భగవాన్ నాయ క్, లుగా హాజరై అంబేద్కర్ జయంతి అనంతరం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులం అణిచివేతలు, కులం దురహంకారం , పీడనాలు లేని ఆత్మగౌరవ సమాజం కోసం పోరాడిన సాంఘిక విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం పెట్టేందుకు సహకరించిన పెద్దలకి, ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శాగం రాఘవరెడ్డి, శాగం అంజిరెడ్డి, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, నాగెండ్ల వెంకటరెడ్డి, ఇరిగి గంగయ్య, చెవ్వ నాసర్ రెడ్డి, మెరావత్ ముని నాయక్ , కొర్ర శంకర్ నాయక్,రామయ్య, అనుముల చిన్న బిక్షం, మల్లయ్య, ప్రమీల, ఇరిగి నాగయ్య, అనుముల అంజి, దావీదు, నాగ లక్ష్మయ్య, కలమ్మ సాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆహార పరిరక్షణ, నిబంధనలపై శిక్షణ

నవతెలంగాణ-నల్లగొండ

హోటల్ యాజమాన్యం, సిబ్బందికి ఆహార పరిరక్షణ నిబంధనలు, విధానాలపై శుక్రవారం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్‌లోని మనోరమ హెూటల్‌లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ అనేది (ఎఫ్ఎస్ఎస్ఏఐ) చే గుర్తించబడిన ఒక అవగాహన కార్యక్రమం. దీని ద్వారా ఆహార పరిరక్షణ, పరిశుభ్రతను నిర్ధారించడానికి ఆహార పరిరక్షణ, నిబంధనలు, విధానాలపై విజ్ఞానం, అవగాహనను పెంచడానికి కార్యక్రమం ఉపయోగపడుతుంది. కొంతమందికి ఆహార పరిరక్షణ, శుచి, శుభ్రత కోసం శిక్షణలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారిని స్వాతి మాట్లాడుతూ ఆహార పరిరక్షణపై ఫుడ్ సేఫ్టీ సూపర్‌వైజర్‌లకు శిక్షణా కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. యాజమాన్యానికి పరిశుభ్రత, ఆహారం ప్రమాణాల పాటించే విధానంపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.



విగ్రహావిష్కరణలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

హైదరాబాద్‌లో నిర్వహించే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తన అనుచరులతో కలిసి శుక్రవారం వెళ్ళారు. వెల్లిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, టిఆర్ఎస్ చిట్యాల పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి జిట్టా చంద్రకాంత్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దాసరి నరసింహ, ఎస్ఎంసి చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ, నేతలు సిల్వేరు శేఖర్, రుద్రవరం యాదయ్య, శంకర్ ఉన్నారు.



అంబేద్కర్ విగ్రహా ఏర్పాటు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.గ్రామంలోని గాంధీ సెంటర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అయితగోని పాపయ్య, ఏర్పుల యాదయ్య, పల్లె వెంకటయ్య, చిన్న మల్లయ్య, ఏర్పుల కృష్ణయ్య, డబ్బా నరసింహ, తిరుమని రామకృష్ణ, డప్పు రమేష్, నరసింహ, ఏర్పల శేఖర్, ఏర్పుల వెంకన్న, ఉదయ్, ఈసారపు లింగస్వామి ఏర్పుల శ్రీశైలం, ఏర్పుల ప్రభాకర్, ఏర్పుల శివ, లింగస్వామి, బరిగెల గణేష్, బరిగెల నాగరాజు, పల్లేటి సతీష్, ఏర్పుల నరసింహ, ఏర్పుల రవి, ఏర్పుల శ్రీశైలం, ఏర్పుల మల్లయ్య టైలర్ కృష్ణ, గిరి, ఎల్లయ్య, వెంకటేష్, స్వామి.

మనిషిని మనిషిగా చూసే సమాజం నిర్మిద్దాం

●ప్రముఖులకు అవార్డుల పంపిణీ ●పూలే స్మారక అవార్డు అందుకున్న దండెంపల్లి సత్తయ్య

నవతెలంగాణ-నల్లగొండ



మహనీయుల ఆశయ బాటలో అందరం విజ్ఞానాన్ని పంచి మనిషిని మనిషిగా చూసే సమాజం నిర్మిద్దామని శ్రీనాథ మహాకవి 13వ తరం వారసులు డాక్టర్ కావూరి శ్రీనివాసరావు, కంచర్ల గోపన్న (భక్త రామదాసు) పదోతరం వారసుడు కంచర్ల శ్రీనివాస్, జాయింట్ డైరెక్టర్ విద్యాశాఖ పాలడుగు సరోజినీదేవి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని న్యూస్ స్కూల్లో పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు చిలముల బాల్ రెడ్డి అధ్యక్షతన మహనీయుల స్మారక పురస్కారాలను 2023 అవార్డులను వివిధ విభాగాలలో సామాజిక సేవ, జర్నలిజం, విద్యా, వైద్య రంగాలలో సేవలందించిన ప్రముఖులకి బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ల అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త చాయాసోమేశ్వరాలయ చైర్మెన్ గంట్ల అనంతరెడ్డి, పల్లె కిషోర్ కుమార్, గాదే లింగస్వామి మమతారెడ్డి, రాపోలు భాస్కర్, హైమావతి ఫణి కుమార్, రామ్‌రెడ్డి గాదె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే అవార్డు అందుకున్న దండంపల్లి సత్తయ్య

పత్రికా రంగంలో ,సామాజిక సేవలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న నల్లగొండ పట్టణానికి చెందిన దండెంపల్లి సత్తయ్య మహాత్మ జ్యోతిరావు పూలే స్మారక అవార్డును శుక్రవారం న్యూస్ స్కూల్లో అందుకున్నారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో ఎందరో మహనీయులు జన్మించిన మాసమని వారందరి స్ఫూర్తితో ప్రజలకు విజ్ఞానాన్ని అందించడానికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. కుల,మత రహిత సమ సమాజాన్ని నిర్మిస్తామని తెలిపారు. ఈ అవార్డు నాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. నా సేవలను గుర్తించి అవార్డును అందజేసిన పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు చిలముల బాల్‌రెడ్డికి, జనయత్రీ ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కంబాల శివ లీలకి ధన్యవాదాలు తెలిపారు.

మృత దేహంతో ఆందోళన

●లైంగిక సంబంధం ఉందన్న అనుమానంతో దాడి

●మృతికి కారణమైన బొమ్ము శివను శిక్షించాలి

●శివ ఇంటి ముందు ఆందోళన

నవతెలంగాణ - నిడమానూరు



వివాహేతర సంబంధం కొనసాగిస్తూన్నరన్న అనుమానంతో ఓ యువకుడిని తీవ్రంగా కొట్టడం తో మతి చెందాడని ఆరోపిస్తూ శుక్రవారం నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలోని వెంగన్న గూడెం గ్రామంలో దాడికి పాల్పడిన శివ ఇంట్లో మత దేహం ఉంచి బంధువులు ఆందోళన చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురారం మండలం కొనతాలపల్లి గ్రామానికి చెందిన పెద్ది సైదులు నిడమనూరు మండల కేంద్రంలోని ఓ పాఠశాలలో వ్యాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వెంగన్నగూడెం గ్రామానికి చెందిన ఒక టీచర్ అదే పాటశాలలో పనిచేస్తుండగా ఆమెతో సైదులుకు వివాహేతర సంబంధం ఉందన్న కారణంతో గత రెండు నెలల క్రితం సైదులు సొంత పనుల నిమిత్తం వెంగన్న గూడెం వెళ్లగా అదే గ్రామానికి బొమ్ము శివ అతని అనుచరులు కలిసి సైదులు బండికి అడ్డుగా పెట్టి ఇష్టమొచ్చినట్లు కొట్టారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఇంట్లో వాళ్లు గమనించి అడిగారు. బొమ్ము శివ తన అనుచరులతో తీవ్రంగా కొట్టాడని చెప్పాడు. శివ అదే విధంగా పదిరోజుల క్రితం కొణతాల గ్రామానికి వచ్చి సైదులు భార్యను సైతం బెదిరించాడు. గ్రామ సర్పంచ్ మందలించడంతో అక్కడ నుండి పారిపోయాడు. సైదులును తల్లిదండ్రులు ఆసుపత్రిలో చేర్పించారు. తీవ్ర గాయాల కారణంగా లోపలి అవయవాలు దెబ్బతిన్నాయి. చికిత్సచేసినా పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతిచెందాడు. తమ కుమారుడి చావుకు బొమ్ము శివే కారణమని అతని ఇంటి ముందు సైదులు మృతదేహంతో ధర్నా చేశారు. ఎస్ఐ శోభన్‌బాబు సంఘటనా స్థలానికి వచ్చారు. ఆందోళన విరమించాలని వారిని కోరడంతో తమకు సరైన న్యాయం జరిగితేనే అందోళన విరమిస్తామని కుటుంబసభ్యులు, బంధువులు తెలిపారు. హాలియా సీఐ గాంధీనాయక్ సంఘటనా స్థలానికి చేరుకొని న్యాయం చేస్తామని హామీనివ్వడంతో బాధితులు ఆందోళన విరమించారు. మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియాస్పత్రికి తరలించారు.మతిడి తండ్రి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ఉపాధి కూలీలకు నీరు, నీడ సౌకర్యం ఏర్పాటు చేయాలి

●వ్యకాస రాష్ట్ర కార్యదర్శి.నారిఐలయ్య

నవతెలంగాణ-కట్టంగూర్



ఎర్రటి ఎండలోఉపాది పనులు పనిచేస్తున్న కార్మికులకు నీరు, నీడ సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారిఐలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కట్టంగూర్ మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాది హామీ పనులను పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన వారినుద్దేశించి మాట్లాడారు. పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిధులు కుదిస్తు బవిష్యత్ లో ఈ చట్టం లేకుండ చేస్తుందని చట్ట రక్షణ కై కార్మికులు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా పోరాటాలు చేయాలని కోరారు. ఈ చట్టం రావటం మూలంగా గ్రామీణ ప్రాంత ల్లో పడవగా ఉన్న భూములన్ని సేద్యంలోకి వచ్చాయని. చెరువుల్లో కుంటలు నీటి సంద్రత పెరిగిందని తేలిపారు. ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్య పై ఈ నెల 17,18 తెదిలలో మండల యంపిడిఓ ఆఫీసుల ముందు జరుగు నిరసన కార్యక్రమంలో కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకాస కట్టంగూర్ మండల అధ్యక్షులు ఇటుకాల సురేందర్, కట్టంగూర్ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి శ్రీను, పోడచెటి రూప, నాయకులు ఎకుల సుజాత, కాడింగి ధనలక్ష్మి, అంతటిదనమ్మ, ముక్కంల సైదులు, అల్లి పార్వతమ్మ. నిమ్మన గోటి సుదర్శన్. ముక్కాంల అనిత తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి

నవతెలంగాణ-నల్లగొండ



అంబేద్కర్ ఆలోచన విధానాన్ని, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని వక్త, కథకులు, రచయిత, విమర్శకులు స్కై బాబా అన్నారు. శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి అధ్యక్షతన సెమినార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంబేద్కర్ బాల్యం, విద్యాభ్యాసం, భారత రాజ్యాంగ రచనకు వారు చేసిన కృషి గురించి అనగారిన వర్గాల వారి అభివృద్ధి కోసం కోసం తాపత్రయ పడిన విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, నలపరాజు వెంకన్న, ఆడిట్ సభ్యులు పగిల్ల సైదులు,ఐ సోషల్ మీడియా కన్వీనర్ సైదులు, శ్యామ్, జిల్లా బాధ్యులు వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.